నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

ఆదివారం 11 జూన్ 2023

మెడికో సైఫ్ ఏడాది బహిష్కరణ

సంవత్సరం పాటు సస్పెండ్ చేస్తూ యాంటీ ర్యాగింగ్ కమిటీ ఉత్తర్వులు

నవతెలంగాణ-మట్టవాడ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మెడికో ప్రీతి ఆత్మహత్య కేసులో ర్యాగింగ్ చేసి వేధింపులకు పాల్పడ్డ కాకతీయ మెడికల్ కళాశాల ఎంబీబీఎస్ మూడవ సంవత్సరం వైద్యుడు డాక్టర్ సైఫ్ ను సంవత్సరం పాటు సస్పెండ్ చేస్తూ కాకతీయ మెడికల్ కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ ఉత్తర్వులను జారీ చేశారు. ర్యాగింగ్ కమిటీ నిర్వహించిన విచారణలో మెడికో ప్రీతిని వేధింపులు చేసినట్లు రుజువు కావడంతో సైఫ్ ను ఒక సంవత్సరం పాటు బహిష్కరిస్తూ కమిటీ చర్యలు తీసుకుంది ఈ మేరకు 23 24 అకాడమీకి ఇయర్ ను సైఫ్ కోల్పోయాడు. ఎవరైనా ఇటువంటి ర్యాగింగ్ పాల్పడితే ఇదొక హెచ్చరిక లాంటిదని కాకతీయ మెడికల్ కళాశాలలో ఎవరు ర్యాగింగ్ కు పాల్పడిన ఉపేక్షించేది లేదని కంటి సభ్యులు తెలియజేశారు.

పోలీసు కమిషనర్‌ను కలిసిన ఎస్పీ పుష్ప

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో అదనపు డిసిపిగా విధులు నిర్వహిస్తూ నాన్‌క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందిన కె. పుష్ప శనివారం వరంగల్ పోలీసు కమిషనర్ ఎవి.రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పుష్పను పోలీసు కమిషనర్ ఎవి.రంగనాథ్ అభినందించారు.


సర్కార్ బడుల్లో మౌలిక వసతులేవి ?

నత్తనడకన మన ఊరు మనబడి పనులు

ఈ ఏడాది పాఠ్య పుస్తకాల పంపిణీలో జాప్యమే..

బడి బాటలో నిరాశాజనకంగా విద్యార్థుల నమోదు..

నవతెలంగాణ-వరంగల్




వరంగల్ జిల్లాలో చాలావరకు సర్కారు బడుల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2023 24 విద్యా సంవత్సరంలో కూడా అరకొర వసతులతో విద్యా వ్యవస్థ ప్రారంభమయ్యే పరిస్థితి నెలకొని ఉంది. జూన్ 12న పాఠశాల పున: ప్రారంభం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ పాఠశాలల్లో ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవడంతో పాఠశాల ఆవరణలోని పరిసరాలు అదేవిధంగా మరుగుదొడ్లు మూత్రశాలలు అపరిశుభ్రతకు నిలయంగా మారుతోంది. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడానికి మన ఊరు మనబడి అనే కార్యక్రమం ద్వారా జిల్లాలోని 243 పాఠశాలలను ప్రభుత్వం ఎంపిక చేసింది. కానీ కొన్ని పాఠశాలలో పనులు ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. కొన్ని పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు లేక బహిర్భూమికి వెళుతున్న క్రమంలో గతంలో విద్యుత్ ఘాతానికి గురై సంఘటనలు లేకపోలేదు. పలు పాఠశాలల్లో మంచినీటి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని పాఠశాలల్లో పక్కా భవనాలు లేక చెట్ల కిందనే కూర్చొని పాఠాలు నేర్చుకుని దుస్థితి ఇప్పటికి నెలకొని ఉంది. వర్షం కురిస్తే పాఠశాలకు సెలవు ఇచ్చిన దుస్థితి నెలకొని ఉంది. ఇలా అరకుర వసతులతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు పంపియడానికి వెనుకడుతూ ప్రైవేటు పాఠశాలలకు వెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారు. ఆర్థిక స్తోమత లేక ప్రైవేటు పాఠశాలలో ఫీజులు కట్టలేక ఉన్న కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ బడులకు పంపిస్తున్నారు. 2023 24 విద్యా సంవత్సరంలో బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్య తక్కువగా నమోదు కావడం జరిగింది. ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఇస్తూ ఎక్కువగా ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ఆ దిశగా విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు అనాస క్తి చూపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేసినప్పటికీ ప్రభుత్వం అనుకున్న రీతిగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు రావడానికి సుముకుత చూపడం లేదు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యావ్యవస్థను కార్పొరేట్ విద్యా వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం మన ఊరు మనబడి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినప్పటికీ తొలివిడతగా పనులు నత్తనడక నడవడంతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు పాఠశాల సుందరీ కరణ వంటి పనులు అనుకొని రీతిగా శరవేగంగా సాగక అసంపూ ర్తిగానే నెలకొన్నాయి. ఈ విద్యా సంవత్సరం కూడా అరకొర వసతులతో ప్రభుత్వ పాఠశాలలో పునః ప్రారంభం అవుతాయి. ఈ సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ముందస్తుగా పుస్తకాలు ఏకరూప దుస్తులు ప్రభుత్వం నుండి అందుతాయని ఎదురుచూసిన విద్యార్థులు ఇప్పటికీ పుస్తకాలు ఏకరూప దుస్తులు అందకపోవడంతో విద్యార్థులు నిరాశాజనకంగా ఉన్నారు. బడిబాట కార్యక్రమం జూన్ 17 వరకు కొనసాగుతూ ఉంది ఏది ఏమైనప్పటికీ బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రతి తల్లిదండ్రులకు ఇంటింటికి వెళ్లి సర్కారు బడులలో చేర్పించాలని అవగాహన కల్పించిన నమోదు చేయడానికి అనాసక్తి చూపుతున్నారని తెలుస్తున్నది.ఇదిలా ఉంటే

మౌలిక వసతులు లేకపోవడం ఒక ఎత్తైతే సరిపడా పంతుళ్లు లేకపోవడం వల్ల విద్య బోధన సక్రమంగా సాగక పోవడంతో ఈసారి పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం ఆశించినంతగా ఫలితాలు రాకపోవడం గమనర్హం. ఇదిలా ఉంటే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం పరిచి కార్పొరేట్ స్థాయిలో ఉంచాలనే సదుద్దేశంతో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా వరంగల్ జిల్లాలో 645 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు ఉండగా అందులో తొలి విడతగా 223 బడులను ఎంపిక చేసింది. ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు, పాఠశాల భవనాల సుందరీకరణ వంటి పనులు చేయడానికి ఫిబ్రవరి నెలలో అట్టహాసంగా ప్రారంభించినప్పటికీ ఇప్పటికీ 27బడులలో పనులు పూర్తయి,సుమారుగా 196 బడులు అనుకున్న రీతిగా ఇప్పటికీ పనులు పూర్తి కాకపోవడంతో చాలా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కొరత ఇప్పటికి వెంటాడుతూనే ఉంది. యాజమాన్యాల్లో 645 పాఠశాలలు ఉండగా అందులో నిబంధనల మేరకు 3040 మంది ఉపాధ్యాయులు పని చేయాల్సి ఉంది అయితే జిల్లాలో మాత్రం 2540 మంది ఉపాధ్యాయులు మాత్రమే పని చేస్తున్నారు. ఇంకా 500 మంది ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.ఉపాధ్యాయుల కొరత ద్వారా కూడా పదవ తరగతి ఫలితాల్లో ఆశించినంతవిద్యార్థులు ఉత్తీర్ణత కాకపోవడం వల్ల విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో నమోదు చేయడానికి తల్లిదండ్రులు అ నాసక్తి చూపుతున్నారు. ఏదేమైనప్పటికీ ఉన్నతాధికారులు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల యొక్క నమోదును పెంచి సకాలంలో మౌలిక వసతులు ప్రతి పాఠశాలలో ఉండే విధంగా ఆశించే వారు లేక పోలేదు.

నేడు గ్రూప్-1 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

వరంగల్ సీపీ ఎవి.రంగనాథ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :




తెలంగాణ రాష్ట్ర సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్ష నిర్వహించబడే పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ పోలీసు కమిషనర్ ఎ వి రంగనాథ్ తెలిపారు. ఈ పరీక్ష భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీసు కమిషనర్, పోలీసు అధికారులతో శనివారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పోలీసు కమిషనర్ ఎవి రంగనాథ్ మాట్లాడుతూ ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించబడే ఈ పరీక్షకు 34 వేల 162 మంది అభ్యర్థులు హాజరవుతుండగా వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 89 పరీక్షా కేంద్రాలలో ఈ పరీక్ష జరుగనుందన్నారు. ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 70, ఈస్ట్ జోన్ పరిధిలో 5, వెస్ట్ జోన్ పరిధిలో 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ పరీక్షను సజావుగా నిర్వహించడానికి పరీక్షా కేంద్రానికి 500 మీటర్ల పరిధిలో ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు సెక్షన్ 144 అమలు చేస్తున్నామన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్‌లు మూసివేయాల్సిందిగా వరంగల్ పోలీసు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ సమావేశంలో క్రైమ్ డిసిపి మురళీధర్, సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారీ, ఈస్ట్ జోన్ డిసిపి కరుణాకర్, అదనపు డిసిపి సంజీవ్‌తోపాటు ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

అభ్యర్థులకు సూచనలు

1. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు కేవలం చెప్పులు మాత్రమే ధరించాలి. 2. బూట్లు, బెల్ట్ ధరించి వచ్చే అభ్యర్థులను పరీక్షా కేంద్రానికి అనుమతించరు. 3. ఉదయం 8.30 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడుతుంది. 4. ఉదయం 10.15 గంటల తరువాత అభ్యర్థులను ఎవరినీ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడదు. 5. అభ్యర్థులు తమ వెంట ఎలాంటి వస్తువులు అనగా సెల్‌ఫోన్లు, చేతి గడియారాలు, హెడ్ ఫోన్స్, బ్యాగులు తీసుకురావద్దు. 6. పరీక్ష సమయం ముగిసిన అనంతరం అభ్యర్థులను పరీక్ష గది బయటకు అనుమతించబడుతుంది. 7. అభ్యర్థులను ముందుగా క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్షా కేంద్రానికి అనుమతించబుతుంది. 8. దివ్యాంగులకు పరీక్ష రాసే వ్యక్తులు సంబంధిత అధికారులు జారీ చేసిన పత్రాలతో పరీక్షా కేంద్రానికి హాజరు కావాల్సి వుంటుంది.

జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

నవతెలంగాణ-వరంగల్/ఎన్‌జీవోస్ కాలనీ



జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం అయిందని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్మన్స్ కె.రాధాదేవి, హన్మకొండ జిల్లా ప్రధాన న్యాయమూ ర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హనుమకొండ చైర్మన్ ఎం. క్రుష్ణ మూర్తి కలిసి న్యాయ సేవా సదనం భవనం లో శనివారం జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయ మూర్తులు మనీషా మెహ్రా, వై.సత్యేంద్ర, ఎం.వెంక టేశ్వరరావు, న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ జిల్లా కార్యదర్శి జె.ఉపేందర్ రావు, హన్మ కొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బీ శ్రీనివాస్, వరంగల్ జాయింట్ కలెక్టర్ శ్రీవత్స, ఈస్ట్ జోన్ డీ సీ పీ ఎంఏ బారి, వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలుకుర్తి ఆనంద్ మోహన్, వై.శ్యామ్ సుందర్ రెడ్డి, గవర్నమెంట్ ప్లీడర్ శ్యామ్ సుందర్, డిప్యూటి డైరెక్టర్ సత్యనారాయణ, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు ఈవి శ్రీనివాసరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లాలో 07 బెంచీల ను ఏర్పాటు చేసి, మొత్తం 2721, పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు 45, ఎంవీఓపీ 18 కేసులకు రూ.59,82,000 లు, ఈపీ18, ఓఎ స్.05, ఎన్.ఐ.యాక్ట్.04, డీవీసీ 01, క్రిమినల్ కేసులు 672, బ్యాంక్ పీఎల్ సీ కేసులు 64 రూ. 1,35,02,872 లు, పరిష్కరించారని తెల్పారు. హన్మకొండ జిల్లాలో 5 బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 188 పెండింగ్ కేసులను,ఇందులో సివిల్ కేసులు 35, ఎంవీఓ పీ 15 కేసులకు రూ.52 లక్షలు, ఈపీ16, ఓ ఎస్ 4, క్రిమినల్ కేసులు 153, బ్యాంక్ పీఎల్ సీ 123 కేసులకు రూ. 40,85,124 పరిష్కరించారు ఈ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కక్షిదారులకు ఉచితంగా ఆహారం, త్రాగు నీరు అందజేశారనీ తెలిపారు.



ప్రజల చెంతకు ప్రభుత్వ పాలన

జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్

నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పరిపాలన వికేంద్రీకరణ కారణంగా ప్రజల చెంతకు ప్రభుత్వ పాలన అందుతుందని జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం హనుమకొండ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రగతి నివేదిక ను ఆవిష్కరించారు. తెలంగాణ సుపరిపాలన దినోత్సవం సందర్భంగా వివిధ శాఖలలో వచ్చిన మార్పులు, ప్రజలకు అందిస్తున్న సేవలు అధికారులు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సి క్తా పట్నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్మెన్ సుధీర్ కుమార్, కుడా చైర్మెన్ సుందర్ రాజ్ యాదవ్,జిల్లా గ్రథాలయ సంస్థ చైర్మెన్ అజీజ్ ఖాన్, సీపీ ఎవి రంగనాథ్ లు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 9వ రోజున సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటున్నాము. తాను తెలంగాణ కు ముందు ఎదుర్కన్న ఇబ్బందులను పరిస్థితులను వివరిస్తూ తెలంగాణ వచ్చిన తర్వాత ఈ 9 సంవత్సరాల కాలంలో పరిపాలనపరంగా, సాంకేతిక పరంగా అన్ని రంగాలలో దేశంలో ముందంజలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అన్ని కులాలకు, మతాలకు పెద్ద పీట వేస్తుందన్నారు. మన ముఖ్యమంత్రి కెసిఆర్ నాయత్వములోనీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావడానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గొల్ల, కురుమల కు గొర్రె పిల్లల పంపిణీ, మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ, మోటార్ వెహికిల్లు, చేపల మార్కెట్లు, రజకులకు అధునాతన దోబీ ఘాట్లు, ఉచిత కరెంట్, నాయి బ్రాహ్మణులకు ఉచిత కరెంట్, శాలివాహనులకు కుండల తయారీ యంత్రాలు,పేదింటి ఆడపిల్లల వివాహాలకు తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ ద్వారా సాయం చేస్తూ ఆదుకొంటు%శీ%దన్నారు. కెసిఆర్ కిట్, ఆరోగ్య లక్ష్మి, రైతు బంధు, రైతు భీమా, దళిత బంధు, గిరిజన బంధు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయన్నారు. మన జిల్లాలో రైతు బంధు పథకం లాంటి అనేక సంక్షేమ, అభివద్ధి పథకాలను చేపట్టడం జరిగింది అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 9వ రోజున సుపరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రతి డిపార్ట్మెంట్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ శాఖకు సంబంధించిన అభివద్ధి పనులను క్లుప్తంగా వివరించినందుకు, ఈ 21 రోజులు ప్రతిరోజు సమన్వయంతో ఈ ఉత్సవాలను విజయవంతం చేస్తున్నందుకు అధికారులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, రెవిన్యూ సంస్కరణలు, ప్రస్తుతం జరుగుతున్న అభివద్ధి వివరించారు.


ఈ కార్యక్రమం లో జీ డబ్ల్యూ ఎమ్ సి కమిషనర్ రిజ్వాన్ భాష, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ లలితా యాదవ్, మాజీ కుడా చైర్మెన్ యాదవరెడ్డి, డీఆర్ వో వాసుచంద్ర, పరకాల ఆర్డీవో రాము, డీఆర్డీవో శ్రీనివాస్, సీపివో సత్య నారాయణ రెడ్డి, జీఎమ్ ఇండస్ట్రీస్ హరి ప్రసాద్, డీఎమ్డబ్ల్యూవో మేన శ్రీను, ఎస్ ఈ ఇరిగేషన్ సుధాకర్ రెడ్డి, టీ జీ వో అధ్యక్షులు జగన్మోహన్ రావు ,టీ ఎన్ జీ వో అధ్యక్షులు ఆకుల రాజేందర్, ఇతర శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

మీడియన్‌లలో ప్లాంటేషన్ చేపట్టండి

బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

నవతెలంగాణ-వరంగల్

సెంట్రల్ మీడియన్ లలో ప్లాంటేషన్ చేపట్టాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికా రులను ఆదేశించారు. శనివారం నగరంలో ని పోచమ్మ మైదాన్ దేశాయిపేట లక్ష్మి టౌన్షిప్, ధర్మారం గ్రాండ్ ఎంట్రెన్స్ ఏరియా, వెంకట్రామ జంక్షన్,రైల్వే స్టేషన్, నాయుడు పెట్రోల్ పంపు, ఉర్సు రంగలీల మైదానం, పురావస్తు ప్రదర్శనశాల, ఖుష్ మహల్ ప్రాంతాలలో కమిషనర్ క్షేత్రస్థాయి లో పర్యటించి పారిశుధ్యాన్ని, సెంట్రల్ మీడియన్ లలో ప్లాంటేషన్ లను పరిశీలించి సమర్థ నిర్వహ ణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ ధర్మారం నుండి చింతల్ ఫ్లైఓవర్, నాయుడు పెట్రోల్ పంపు జంక్షన్ ప్రాంతాలలో ప్లాంటేషన్ తో పాటు గ్యాప్ ఫీల్లింగ్స్ పూర్తి చేసి ఆయా ప్రాంతాలు పరిశుభ్రం గా ఉండేలా చర్యలు చేపట్టాలని, ఖుష్ మహల్ ఏరియాలో ఎవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని, ఖిలా వరంగల్ తో పాటు వెంకట్రామ జంక్షన్ నుండి చింతల్ ఫ్లైఓవర్ వరకు వెంకట్రామ జంక్షన్ నుండి ఎస్ఎన్ఎం క్లబ్ జంక్షన్ వరకు వెంకట్రామ జంక్షన్ నుండి గోపాలస్వామి ఆలయం వరకు మొక్కల పెంపకం చేపట్టడంతో పాటు గ్యాప్ ఫిల్లింగ్స్ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉర్స్ గుట్ట వద్ద నిర్మిస్తున్న ఎస్ టీ పీ ను పరిశీలించి దాదాపు పనులు పూర్తయ్యా యని, త్వరితగతిన ఫినిషింగ్ పూర్తి కావాలన్నా రు. అనంతరం టీఎస్ బీ పాస్ క్రింద భవన నిర్మాణ అనుమతుల నిమిత్తం వాల్ మార్ట్, హంటర్ రోడ్ ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు.ఈ కార్యక్ర మంలో అదనపు కమిష నర్ అని సుర్ రషీద్, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, సీ హెచ్ ఓ శ్రీనివాస రావు, ఎస్ ఈలు ప్రవీణ్ చంద్ర, కష్ణరావు, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.





వరంగల్ ఎంజీఎంను తనిఖీ చేసిన డీఎంఈ

నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 14 నిర్వహించ తలపెట్టిన వైద్య ఆరోగ్యశాఖ దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన నిమిత్తమై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రమేష్ రెడ్డి శనివారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించారు. ఎంజీఎం హాస్పిటల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లాల వైద్య అధికారులు జిల్లాలలోని సూపర్డెంట్ స్థాయి ఆసుపత్రుల సూపర్డెంట్ వైద్యధికారులతో సమీక్ష నిర్వహించినారు. సమావేశంలో వారికి హెల్త్ డే విజయవంతనికి చేయవలసిన ఏర్పాట్లను చెప్పడంతో పాటు పలు సూచనలతో దిశా నిర్దేశము చేసారు. ఆనంతరము ఎంజీఎం ఆస్పత్రి వార్డులలోని రోగులకు అందుతున్న సౌకర్యాల పై రోగులను రోగి బంధువులను అడిగి తెలుసుకున్నారూ. ఆసుత్రిలో రోగులకు అందుతున్న బోజనము తణికీ చేస్తు వారికి అందుతున్న ఆహారాన్ని ఆయన తనకు వడ్డించుకుని అక్కడే తిని రుచి చూసిన ఆయన భోజనంలో పదార్థాలు సరిగా ఉన్నప్పటికీ పెరుగు విషయంలో క్వాలిటీ సరిగా లేదని అసంతప్తి వ్యక్తపరిచారు. డైట్ లో ఏదైనా ఒక రకం పండ్లు అందించాల్సి ఉండగా లేకపోవడంపై లేకపోవడము పై ఆగ్రహము వ్యక్తంచేస్తు డైటీషన్ హెచ్చరించారు.

రైతులను మోసం చేస్తున్న నయవంచక మోడీ ప్రభుత్వం

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి విమర్శ


నవతెలంగాణ-నల్లబెల్లి



రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటకు ఉత్పత్తి ఖర్చుల కంటే తక్కువగా మద్దతు ధరలు ప్రకటించి రైతులను మోడీ ప్రభుత్వం నయవంచక ప్రభుత్వం మళ్లీ మోసం చేసిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శనివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసింహారెడ్డి హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ముందుగా తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకుడు కడియాల వీరాచారి రైతు సంఘం జెండాను ఆవిష్కరించి నినాదాలు చేశారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలో ఒక్కటంటే ఒక్క పంటకు కూడా సి2 ప్లస్ 50 పర్సెంట్ ప్రామాణికాల్లో ఇవ్వకపోవడం దుర్మార్గంఅన్నారు. విత్తనాలు, ఎరువులు, రసాయనాలకు ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సాగు ఖర్చులు రైతన్నకు దిగుబండగా మారాయని, అకాల వర్షాలు, ఇతర ప్రకతి విపత్తులు రైతులకు ఎంతగానో నష్టాలు తీసుకొస్తున్నాయని తెలిపారు. ఇ-క్రాప్ వంటి డిజిటల్ చిక్కుబుడులతో పంటలకు అందవలసిన భీమా సైతం రైతులకు అందకుండా కోట్లాది రూపాయల ప్రీమియం సొమ్ము కార్పోరేట్ గల్లా పెట్టెలో చేరుతుండే తప్ప అన్నదాతలకు ఊరడింపు దక్కడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ చర్యలు రైతులను ప్రత్యేకించి చిన్న, సన్నకారు రైతులను దగాకు గురి చేస్తుందని, వరి ధాన్యం క్వింటాలుకు 2866 కేంద్రం ప్రకటించాలి కానీ ప్రభుత్వం మద్దతు ధర 2183 రూపాయలు ప్రకటించిందని దీనివల్ల ఒక క్వింటాకు రైతుకు 683 రూపాయలు నష్టం వాటిల్లుతుందని, వేరుశనగకు 8025 ప్రకటించాల్సి ఉందని కానీ ప్రభుత్వం 6377 ప్రకటించిందని దీనివల్ల క్వింటాకు 1648 రూపాయలు రైతు నష్టపోతున్నారని, మొక్కజొన్నకి 2695 ప్రకటించాల్సి ఉండగా ప్రభుత్వం 2090 ప్రకటించిందని దీనివల్ల క్వింటాకు రైతు 605 నష్టపోతున్నారని, పత్తికి క్వింటాకు 8679 ప్రకటించాల్సి ఉండగా కానీ ప్రభుత్వం 6620 ప్రకటించిందని దీనివల్ల రైతు ఒక క్వింటాకు రెండువేల2059 రూపాయలను నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులు వంచించడం కంటే దేశద్రోహం ఉండదని మోడీ సర్కార్ ఇప్పటికైనా స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన సి2 ప్లస్ 50% ప్రకారం ఎంఎస్పి ప్రకటించి చట్టబద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి అబ్బాస్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, వరంగల్ జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు, జిల్లా అధ్యక్షుడు పి కష్ణారెడ్డి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు కే కుమారస్వామి, నాయకులు ఎస్.కె అన్వర్, శ్రీనివాస్ రెడ్డి, రాధారపు మల్లయ్య, సిఐటియు నాయకులు కడియాల మనోహర్, బొడిగె సమ్మయ్య, ప్రజాసంఘాల నాయకులు గంగారపు లింగయ్య, లింగాల మల్లయ్య, కమతం వెంకటేశ్వర్లు, మంజుల, సాయిలు, బీరం శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా తెలంగాణ రైతు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లింగనిర్ధారణ స్కానింగ్ యంత్రాలను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

నవతెలంగాణ-మట్టెవాడ



ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అర్హత లేని వ్యక్తులకు లింగానిర్ధారణ చేసే స్కానింగ్ యంత్రాలను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను జేయూసి , దామెర పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్టు చేసారు. వీరి నుండి సూమారు 25 లక్షల రూపాయల విలువగల 6 పోర్టబుల్, 12 ఫిక్సిడ్ స్కానింగ్ యంత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడకు చెందిన చెందిన మల్లిపుడి అశోక్ కుమార్,(34) నెల్లూరు జిల్లా కావలికి చెందిన తాతపూడి కిరణ్ కుమార్,(29), లు అక్రమ గర్భ నిర్ధారణ చేసే యంత్రాలను అనర్హులకు అమ్ముతుండగా పట్టుకున్నట్టుగా పోలీసులకు అందిన సమాచారం మేరకు దానితోపాటు గత నెలలో అక్రమంగా లింగనిర్ధారణకు పాల్పడుతూ అరెస్టుయిన ప్రధాన నిందితుడు వేముల ప్రవీణ్ ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో ఒకడైన విజయవాడకు చెందిన మల్లిపుడి అశోక్ కుమార్ విజయవాడలో 2012 సంవత్సరం నుండి ఎమిలిటి కన్సల్టెన్సీ సర్వీస్ ఇంజనీర్ ఈసీజీ, అల్ట్రా సౌండ్ స్కానింగ్ యంత్రాలను మరమ్మత్తులు చేసేవాడు. నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం 2018లో విజయవాడ లోని అబీరనగర్ ఒక గదిని కిరాయికి తీసుకొని స్వంతంగా అస్త్రానిక్ టెక్నాలజీ పేరుతో బయోమెడికల్ ఎక్విప్మెంట్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేసి వివిధ రకాల బయోమెడికల్ యంత్రాలను మరమ్మత్తులు చేసేవాడని, ఇదే క్రమంలో గతంలో పలు ప్రాంతాల్లోని హస్పటల్స్ కు చెందిన స్కానర్లు మరమ్మత్తు చేయడం ద్వారా సంబంధిత డాక్టర్లతో పరిచయం కావడంతో నిందితుడు అశోక్ కుమార్ అట్టి హస్పటల్స్ నుండి పాత స్కానర్లను కోనుగోలు చేయడంతో పాటు నిందితుడు చెన్నై నగరంలో గుర్తింపు లేని బయెమెడికల్ సర్వీస్ కేంద్రాల నుండి పాత స్కానింగ్ యంత్రాలను తక్కువ ధరలకు కోనుగోలు చేస్తు ఈ విధంగా కోనుగోలు చేసిన స్కానింగ్ యంత్రాలను ఎక్కువ ధరకు నిందితుడు అర్హతలేని వ్యక్తులకు విక్రయించేవాడు. గతంలో నిందితుడు అశోకకుమార్ వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో స్కానింగ్ యంత్రాల మరమ్మత్తు చేసే క్రమంలో వేముల ప్రవీ వ్యన్న పరిచయంతో నిందితుడు వేముల ప్రవీణ్కు ఎలాంటి ముందస్తూ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఒక స్కానింగ్ యంత్రాన్ని నిందితుడు విక్రయించాడు. ప్రస్తుతం విక్రయించడానికి సిద్ధంగా వున్న మరో 4 పోర్టబుల్ మరియు 11 ఫిక్స్ డ్ స్కానింగ్ యంత్రాలను కేయూసి పోలీసులు నిందితుడి నుండి స్వాధీనం చేసుకున్నారు. మరో సంఘటనలో గత నెలలో అక్రమంగా లింగనిర్ధారణకు పాల్పడుతుండంతో దామర పోలీసులు అరస్టు చేసిన నిదితురలు ఇచ్చిన సమాచారం మేరకు దామెర పోలీసులు డా. సబితకు అక్రమంగా స్కానింగ్ యంత్రాన్ని విక్రయించిన మరో నిందితుడు తాతపూడి కిరణ్ కుమార్ పోలీసులు అరెస్టు చేసి విచారించగా నెల్లూరు జిల్లా, కావలి ప్రాంతానికి చెందిన నిందితుడు కిరణ్ కుమార్ 2018 సంవత్సరంలో డేవిస్ మెడికల్ ఎక్యూప్మెంట్ కంపెనీ సెల్స్ మెన్ గా పనిచేయడం ప్రారంభించాడు. సెల్స్ మెస్ గా పనిచేస్తూనే స్కానింగ్ యంత్రాల మరమ్మత్తులు చేయడం నేర్చుకున్నాడు. 2021 సంవత్సరంలో సెల్స్ మెన్ ఉ ద్యోగాన్ని మానేసి తక్కువ సమయంలో ఎక్కువగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం కావలి ప్రాంతంలో పవిత్ర టెక్నాలజీ పేరుతో స్కానింగ్ సర్వీసు సెంటర్ ఏర్పాటు చేసి వివిధ హస్పటల్స్ లోని స్కానింగ్ యంత్రాలను మరమ్మత్తులు చేసేవాడు. నిందితుడు వినియోగానికి అనువుగా లేని స్కానింగ్ యంత్రాలను హస్పటల్ యాజమాన్యం నుండి కోనుగోలు చేసే

వాటిని మరమ్మత్తులు చేసిన వాటిని తిరిగి ఎలాంటి అనుమతులు లేకుండా స్కానింగ్ యంత్రాలను విక్రయించేవారు. నిందితుడికి గతంలో సెల్స్ మెన్ హనుమకొండకు వచ్చిపోయే క్రమంలో డా. సబితతో వున్న పరిచయంతో నిందితుడు డా. సబితకు ఎలాంటి అనుమతులు లేకుండా ఒక లక్ష రూపాయలకు ఒక స్కానింగ్ యంత్రాన్ని విక్రయించినట్లుగా నిందితుడు అంగీకరించినాడని పేర్కొన్నారు. ఇతని నుండి మరో రెండు పోర్టబుల్ మరియు ఒక ఫిక్స్ స్కానింగ్ యంత్రాన్ని దామెర పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్పీ పుష్పా, ఏ.హెచ్.టి.యు. ఇన్స్పెక్టర్ సుజాత, కమాండ్ కంట్రోల్ ఇన్స్పెక్టర్ వినయకుమార్, కాయూసి, దామెర, నెక్కొండ ఎస్.ఐలు సతీష్, రాజేందర్, జానీ పాషా, షేక్, ఫసియుద్దీన్, మల్లేషం, ఏ.ఏ.ఓ సల్మారా షా, హెడ్ కానిస్టేబుల్ నర్సింగరావు, కానిస్టేబుళ్ళు సంపత్, రాజేశ్, రవీందర్, సైబర్ క్రైం కానిస్టేబుల్ రాజు, ఏ.హెచ్.టి.యు సిబ్బంది ఏఎస్ఐ భాగ్యలక్ష్మీ, హెడా కానిస్టేబుల్ సమీయుద్దీన్, కానిస్టేబుల్ శ్రీనివాస్ ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

రైస్ మిల్లులో భారీ అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని కేస ముద్రం విలేజ్ గ్రామ పరిధిలో మహాదేవరైస్ ఇండస్ట్రీస్‌లో శనివా రం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ సంఘట నలో దాదాపు రూ. 1కోటి నుండి రూ.3 కోట్ల విలువైన ధాన్యం బస్తా లు, బియ్యం బస్తాలు, మిల్లు మిష నరీ, విద్యుత్ మోటార్స్ కాలి బూడిదయ్యాయి. ఉదయం మిల్లులో నుంచి పొగలు బయ టికి రావడంతో అది గమనించిన కూలీలు వెంటనే మిల్లి యజమానులకు సమాచారం అం దించారు. వారు వచ్చి వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అప్పటికే మిల్లి లోపల సగానికి పైగా ధాన్యం బియ్యంబస్తాలు అంటుకున్నాయి. మిల్లు మొత్తం పొగ తో కమ్ముకుంది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా గుర్తించారు. ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులో నిలువ చేయడానికి ఇటీవలే పంపింది. గత వానకాలం సీజన్‌లో కూడా ధాన్యం మిల్లు బియ్యం పట్టించడానికి ప్రభుత్వం మహాదే వ రైస్ మిల్లుకు కేటాయించింది. పెద్దఎత్తున ధాన్యం బియ్యం మిల్లులో నిలువ ఉన్నట్లు సమాచారం. ఘటన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గురైన మిల్లు యజమానికి అధైర్యపడవద్దన్నారు. మహాదేవ రైస్ ఇండస్ట్రీ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల భారీ ఆస్తి నష్టం జరిగిందని ఆయన అన్నారు. స్థానిక ప్రజలు ఫైర్ స్టేషన్ కోసం ఎన్నోసా ర్లు అధికారులను రాజకీయ నాయకులను మొరపెట్టుకున్న నేటి వరకు మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ లేకపోవడం వల్ల చాలా సార్లు అగ్ని ప్రమాదాలు సంభవించి కోట్ల ఆస్తి నష్టాలు జరిగాయని ఇప్పటికైనా ఉన్నతాధికారులు కేసముద్రం మండలంలో జాతీయ వ్యవసాయ మార్కెట్ నుండి అధికంగా మిల్లులు ఉండడంతో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు కోటగుళ్లలో కవి సమ్మేళనం



నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఆదివారం సాయంత్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్స వాలలో భాగంగా కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇప్పటికే ఆల యాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణాన్ని అధికారుల పర్యవేక్షణలో చెత్త చెదారం లేకుండా తొలగించారు. ఆలయ ప్రాంగణంలోని గ్రౌండ్ లో భారీ వేదికను ఏర్పాటు చేశారు. ఆదివారం సాయం త్రం నిర్వహించే కవి సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లాలోని ఉన్నత స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.

12న తెలంగాణ రన్‌ను విజయవంతం చేయండి : ఎస్ఐ

మహదేవపూర్ ఎస్సై సుధాకర్



నవతెలంగాణ-మహాముత్తారం

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ అధ్వర్యంలో నిర్వహించే జూన్ 12న జరిగే 2కె రన్ సంబంధించి మహా ముత్తారం మండలం నుండి యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని, అలాగే రన్‌లో ముందుగా వచ్చిన మెంబెర్స్‌కు ప్రైజ్‌లు ఇవ్వబడును. యువకులు మీమీ పేర్లతో అడవీ ముత్తారం పీఎస్‌లో నమోదు చేసుకోగలరని స్థానిక ఎస్సై సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం..



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని ఎనకపల్లి గ్రామ సమీపంలో పెద్ద వాగు వద్ద గల రెండు లేదా మూడు రోజుల క్రితం గుర్తు తెలియని శవం ఉన్నట్లు ఎంకపల్లి గ్రామస్తులు పోలీ సులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ రాజ్‌కుమార్ సంఘటన స్థలం చేరు కొని మతి స్థిమితర లేని వ్యక్తిగా గ్రామస్తులు గత కొన్ని రోజుల నుండి గ్రామంలో తిరుగుతున్నట్లు తెలపడంతో ఈ వ్యక్తి వడదెబ్బకు చనిపోయి ఉంటారని పోలీ సులు భావించారు. మతి స్థిమితం లేని వ్యక్తిగా గుర్తించి సర్పంచ్ కిష్టయ్య గ్రామ స్తుల సమక్షంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు. గుర్తుతెలియని శవం సంబంధించి డబ్బాల అంగి వేసుకున్నట్లు, వివరాలు తెలిసి నవారు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు కిషోర్

నవతెలంగాణ-కాటారం

ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కిషోర్ మాట్లాడుతూ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తూ విద్యార్థులకు చదువుని అమ్ముకుంటూ వారికి చదువు దూరమయ్యేలా కార్పొరేట్ శక్తులు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఫీజులను నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ అధికార యంత్రాంగం పట్టించుకోకుండా కార్పొరేట్ వ్యక్తులకు కొమ్ము కాస్తూ విద్యను నీరుగారుస్తున్న పరిస్థితి ఇంటింటికి తిరుగుతూ ముందస్తు అడ్మిషన్లు చేస్తూ ముందుగా అడ్మిషన్లు చేస్తే ఫీజుల్లో రాయితీ అంటూ తల్లిదండ్రులను మభ్యపెడుతూ ఆశ చూపుతున్నారని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వాధికారులు స్పందించి ఫీజులను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరేష్, తరుణ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



నవతెలంగాణ-గణపురం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జూలై 1 నుండి వికలాంగులకు పెన్షన్ రూ.4116 రూపా యలు చేస్తున్నందుకు గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వికలాంగుల మండల అధ్యక్షులు సోన్నాయిల వెంకటేష్, ఉప సర్పంచ్ పోతర్ల అశోక్, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గుర్రం తిరుపతి గౌడ్, బోయిని సాంబయ్య ముదిరాజ్, పర్వతం శ్రీనివాస్, సోమ విజేందర్, పూజారి రవీందర్, ముల్కల భాస్కర్, పెంద్యాల రవీందర్, గుండాల శంకర్‌లు కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.

మేదరిలు సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు గైని రమేష్



నవతెలంగాణ-మల్హర్‌రావు

మేదరి కులస్థులకు రాష్ట్ర ప్రభు త్వం కల్పించిన రూ.ఒక లక్ష సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసు కోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు గైని రమేష్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామ ంలో మేదరి సంఘం మండల అధ్య క్షుడు రేపాల రమేష్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు గైనీ రమేష్, జిల్లా ప్రచార కార్యదర్శి రేపాల శంకరయ్యలు హాజరై మాట్లాడారు. జిల్లా ల్లోని అర్హులైన మేదరి కులస్థులు ప్రభు త్వం అందిస్తున్న పూర్తి స్థాయి రూ. ఒక లక్ష ను సద్వినియోగం చేసుకునే విధంగా జిల్లాల్లోని అన్ని మండలాల కమిటీలు, మండలాల్లో ఉన్న ప్రతి ఒక్క జిల్లా బాధ్యులు అవగాహన కల్పించాలని సూచి ంచారు. ఇందుకు సంబంధించిన, ప్రభుత్వం విధించిన విధి, విధానాలను సమా వేశం వేదికగా క్లుప్తంగా వివ రించారు. దరఖాస్తు దారుని వయస్సు 18నుండి 55సంవత్సరాల లోపు కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా ఫుడ్ సెక్యూరిటీ కార్డు(రేషన్ కార్డు), ఆధార్ కార్డు, మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న కులం, ఆదాయం(రూ. లక్ష, 50వేల లోపు), పాస్ ఫోటో, బ్యాంక్ ఖాతా, వీలైతే మొబైల్ నెంబర్, పాన్ కార్డు లతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. త్వరితగతిన దర ఖాస్తులు చేసుకొని ఉండా లన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని మేదరి కులస్థులు సద్వినియోగం చేసు కోవాలని కోరారు. వయసు పరిమితి లేకుండా ఉండాలని, దరఖాస్తు చేసుకు నేందుకు గడువును పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు రేపాల రమేష్, ప్రధాకార్యదర్శి రేపాల రాజశేఖర్, మేదరి సంఘం నాయకులు, మహిళా నాయకులు పాడి రాజేందర్, రేపాల అం జయ్య, రేపాల రవి, రేపాల సమ్మయ్య, రేపాల నర్సయ్య, రేపాల. లక్ష్మణ్, రేపాల శ్రీనివాస్, రేపాల అశోక్, రేపాల సరోజ, రేపాల సరోజన, రేపాల శంకరమ్మ, రేపాల దేవి, రేపాల రాధమ్మ రేపాల కోమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షమమే కేసీఆర్ లక్ష్యం

భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు హరీష్ రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వికలాంగుల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని భారత జాగతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి అన్నారు. శనివారం ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాం గులపైన ఉన్న ప్రేమతో రూ.3016ల నుంచి రూ.4116లకు పెంచడాన్ని హర్షిస్తూ భారతజాగృతి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని టీబీజీ కె ఎస్ కార్యాలయం నుండి అంబే ద్కర్ సెంటర్ వరకు కతజ్ఞతగా ర్యాలీ నిర్వహించి వికలాంగుల తో కెసిఆర్ చిత్ర పటానికి పాలాభి షేకంచేశారు. ఈ సందర్భంగా భారత జాగతి జిల్లా అధ్యక్షులు మాడ హరీష్ రెడ్డి మాట్లాడుతూ దేశం లోనే ఎక్కడ ఏ రాష్ట్రంలో అందించని పింఛన్ కెసిఆర్ అందిస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ఉన్నప్పుడు రూ.30లు నుండి రూ.70లకు నుండి రూ. 200 వరకే పరిమితం ఆయన నేడు స్వరాష్ట్రంలో రూ.1500లు నుంచి రూ.3016లు నుంచి రూ.4116లు వరకు ముఖ్యమంత్రి చేశారని కేసీఆర్‌కు ధన్యవాదాలు. తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు కుమా రస్వామి గౌడ్, ప్రశాంత్ సదా రఘు, నర్సయ్య, సారక్క, సతీష్, శ్యామ్, రమేష్, రాకేష్ భారత జాగతి నాయకులు అభిలాష్ రెడ్డి, గాజుల అరుణ్, సందీప్ గౌడ్, రాజ్‌కుమార్ బొడ్డు సాయి కుమార్, సాయికుమార్, పొక్కు రి శ్రీనాథ్, అభిలాష్ రెడ్డి, వినయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గండ్ర

రాజకీయాలకతీతంగా పాలన : జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా





నవతెలంగాణ-రేగొండ

రైతు సంక్షేమ ప్రభుత్వం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గండ వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్పెషల్ ఆఫీసర్ సామిల్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుపరిపాలన వేడుకలు జరుగగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా మాట్లాడుతూ సుపరిపాలన అంటే ప్రజలు అధికారుల వద్దకు కాకుండా, అధికారులే ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరింప చేయడమే సుపరిపాలన అని అన్నారు. మండలంలో ఉన్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరింప చేస్తున్నామన్నారు. అలాగే భారతదేశ ప్రజల తలసరి ఆదాయం పెరిగిందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ సంస్కరణల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈరోజు విద్యారంగంలో వచ్చిన సంస్కరణల వల్ల హాస్టల్లో, పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారో ఆన్‌లైన్ ద్వారా తెలుసుకోవడంతో పరిపాలన సౌలభ్యంగా మారిందన్నారు. జిల్లాల పునరి వ్యవస్థీకరణ వలన పరిపాలన సౌలభ్యంగా మారి ప్రజలకు అతి దగ్గరగా మారిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రెండో విడత ప్రవేశపెట్టి అమలుపరచిన కంటి వెలుగు 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు పైబడిన వారందరూ ఉచితంగా పరీక్షించి అవసరమైన వారికి ఆపరేషన్లు, అద్దాలు అందిస్తున్నామని అన్నారు. అలాగే ములుగు జిల్లాను హెల్త్ ప్రొఫైల్ జిల్లాగా ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే గండ్ర అన్నారు. మండలంలో పెండింగ్‌లో ఉన్న భూములను త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామని, రైతులు పండించిన వరి చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి అధైర్య పడవద్దు ఇప్పటికే 90 శాతం వరకు వడ్ల కొనుగోలును పూర్తి చేశామని రానున్న రెండు మూడు రోజుల్లో మిగతా పది శాతం వడ్లను కొనుగోలు చేస్తామన్నారు. మొక్కల కొనుగోలు కొరకు రెండు వేల కోట్ల రూపాయలను బ్యాంకు నుండి అప్పులు తీసుకొచ్చి కొనుగోలు చేస్తున్నామన్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 200 రూపాయల ఉన్న పెన్షన్‌ను రెండువేలకు, వికలాంగుల పెన్షన్లు 3016 ఉన్న పెన్షన్‌ను వికలాంగుల పెన్షన్ను ఈరోజు రూ.4016గా పెంచారన్నారు. విద్యారంగంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నేడు రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా గాంధీ, మహాత్మ జ్యోతిరావు పూలే, మైనార్టీ రెసిడెన్షియల్‌లను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు, మంచి విద్యను విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. గ్రామాల అభివద్ధి కొరకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి సమన్వయంతో పని చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో అన్ని కులాలకు సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. కుల వత్తుల వారికి లక్ష రూపాయల రుణాన్ని, అలాగే గొల్ల, కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మండలంలోని తిరుమలగిరి గొల్ల కురుమ కులస్తులు కలెక్టర్ భవేష్ మిశ్రా కు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డికి గొర్రె పిల్లలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఆశలత, డీఆర్ డీపీడీ పురుషోత్తం, స్థానిక సర్పంచ్ నిషిధర్ రెడ్డి, ఎంపీటీసీ సుమలత, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మహేందర్, ఎంపీడీవో సురేందర్ గౌడ్, తహశీల్దార్ షరోద్దిన్ , పిఏసీఎస్సీ చైర్మన్ విజన్ రావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు రహీం ఎంపిటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు రవీందర్రావు, టేకుమట్ల ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటీసీలు పులి తిరుపతి రెడ్డి, జోరుక సదయ్య, సర్పంచులు నారాయణరెడ్డి, రంజిత్ కుమార్, సంధ్య రజిత, ఎంపీటీసీలు శ్రీధర్ గౌడ్, ప్రతాపరెడ్డి, బీఆర్ఎస్ రేగొండ గోరుకొత్తపల్లి మండల అధ్యక్షులు రాజేందర్, సంతోష్, బీఆర్ఎస్ నాయకులు ఉమేష్ గౌడ్, భిక్షపతి శంకర్, పాపిరెడ్డి నిలబరం వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘం సభ్యురాలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు సోదర భావంతో మెలగాలి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రతిపౌరుడు సోదర భావంతో మెలగాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపాల్ జిల్లా సెషన్స్ అండ్ డిస్ట్రిక్ట్ కోర్ట్ జడ్జిపి.నారాయణ బాబు అన్నారు. శనివారం జిల్లా కోర్టు, సబ్ కో ర్టుల ఆవరణం లో జరిగిన జాతీయ లోక్ అదాలత్ సమావేశానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.జయ రాం రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రతి రెండు లేదా మూడు నెలలకు ఒకసారి నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాబోయే సోమవారం రోజున ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని న్యాయసేవాధికార సంస్థ నిర్వహించబోతుందని జడ్జి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపాల్ జిల్లా సెషన్స్ అండ్ డిస్ట్రిక్ట్ కోర్ట్ జడ్జి పి.నారాయణ బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మానవుడు అంటే సంఘ జీవి, సంఘంలో ఉన్న ప్రతి పౌరుడు సోదరభావంతో మెలగాలన్నారు.

అంతరిక్షంలోకి వెళ్లేంత టెక్నాలజీ వున్నటువంటి ఈరోజుల్లో ప్రజలు గొడవలు పడకుండా మంచి ఉద్దేశాలతో, స్నేహభావంతో మసలుకోవాలన్నారు. మాట్లాడుకొని సమస్యలను పరిష్కరించుకునే స్వభావం భూమ్మీద ఒక్క మనుషులకే ఉందని మరి ఏజీవికి లేదన్నారు. జయశంకర్ భూపాలపల్లి మారుమూల ప్రాంతం అయినప్పటికీ ఇక్కడి చారిత్రక నేపథ్యం చాలా గొప్పదని, ఇక్కడ గోదావరి ప్రవహిస్తుందని, సమ్మక్క సారక్కలు ఇక్కడ కొలువయ్యారని, సింగరేణి ఉందని అన్నారు. పోలీసులు, పారాలీగల్ వాలంటీర్లు, చైల్డ్ లేబర్ అధికారులు, అంగన్వాడీ అధికారులు జిల్లా న్యాయసేవాధికార సంస్థతో కలిసి పనిచేయాలని సూచించారు. ఈరోజు జరిగిన లోక్ అదాలత్ లో జిల్లా కోర్టులో ఆక్సిడెంట్ కేసులు 7 రాజీ అయ్యాయి, వీటిలో మొత్తం రూ.24.50లకు ఇన్సూరెన్స్ కంపెనీ వారితో రాజీ కుదుర్చుకున్నారు. జిల్లా కోర్టులో అప్పీల్ అడాప్షన్ డిక్లరేషన్ కేసు పరిష్కరించబడింది. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జెస్ కోర్టులో 21 క్యాలెండరు కేసెస్, 1 డీవీసీ కేసు, 1 ఎంసీ కేసు పరిష్కరించబడ్డాయి. 78 కేసులలో ముద్దాయిలు నేరం అంగీకరించారు. దానికి గాను జరిమానా రూపాయలు 2,59,600లు ప్రభుత్వానికి చెల్లించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జెస్ కోర్టులో 11 క్యాలెండరు కేసెస్, 1 సివిల్ కేసు పరిష్కరించబడ్డాయి. 55 కేసులలో ముద్దాయిలు నేరం అంగీకరించారు దానికి జరిమానా రూపాయలు రూ.2,32,700లు ప్రభుత్వానికి కట్టినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.రాం చందర్ రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ రాములు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అదులాపురం శ్రీనివాస రావు, కార్యదర్శి ఆనందరావు, భూపాలపల్లి సిఐ రాంనర్సింహారెడ్డి, కక్షిదారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, న్యాయసేవాధికారసంస్థ ప్రతినిధులు,కోర్టుసిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సడాలమ్మ దేవర పూర్వ చరిత్రపై

బిర్సా ముండా రీసెర్చ్ సెంటర్ అధ్యయనం





నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ మండల కేంద్రంలోని కుదురుపల్లి గ్రామంలో గల తోర్రెం వారి వేల్పుల వేల్పు జాతర పూర్వ చరిత్ర పై బిరస ముండా రీసెర్చ్ సెంటర్ బృందం శనివారం అధ్యయనం నిర్వహించింది. మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ న్యూఢిల్లీ వారు పార్ట్ ఆఫ్ మేడారం క్రింద కమిషనర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ తెలంగాణ, 10 కోయ వేల్పు జాతరల పై చరిత్ర అధ్యయనం కోసం ఇచ్చిన వర్క్ లో బాగంగా ఐటీడీఏ పిఓఓ ఏటూరు నాగారం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ పరిశోధన ను కొనసాగిస్తున్నామని బృందం తెలిపింది. అనంతరం పరిశోధన విద్యార్థి తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతం లో 3 నుండి 7 గొట్లకు సంబంధించిన కోయ ప్రజల వేల్పు జాతరలు మొత్తం 150 ఉన్నట్లు మా పరిశోదన బృందం గుర్తించిందని, ఈ వేల్పు జాతరలు పకతి అనుసంధాన జాతరలన్నారు. ఈ వేల్పు జాతరలు చరిత్ర ను బ్రతికించటం లో భాగంగా అధ్యయనాలు గత 10 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు, దానిలో భాగంగా ఈ సడాలమ్మ జాతర అధ్యయనం కోసం వచ్చినట్లు తెలిపారు. హిందూ, క్రైస్తవ ఇతర మతాలకు కోట్ల రూపాయలు కేటాయిస్తున్న ప్రభుత్వాలు వెనుక బడిన దట్టమైన అడవులలో గల ఆదివాసీల జాతరలు పట్ల చిన్న చూపు చూస్తుందన్నారు. ఆదివాసీ పండుగలు కూడా నేడు బయటికి తీసుకొచ్చి అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మహదేవపూర్ మండలం లోని ఈ జాతర కాళేశ్వరం వెళ్ళే దారిలో పూర్వపు వంగిడి చెరువు దగ్గర పూర్వం నుండి తోరెం 6 వ గొట్టు వంశస్థులు ఈ జాతరని నడుపుతున్నారని దీనికి వడ్డెలుగా 7 వ గొట్టు వంశస్థులు మడే వారు వ్యవహరిస్తున్నారన్నారు. ఇక్కడ ఒక అద్భుతమైన ఆర్కిటెక్చర్ పూర్వ గుడి నిర్మాణాన్ని సహజ సిద్ధంగా పుట్ట లో కల గలిపి ఏర్పాటు చేశారన్నారు. ఆ పుట్టలో పూర్వం నుండి నాగు పాము ఉంటుందని దానిని నాగులమ్మ గా కొలుస్తున్నారన్నారు. ఆపుట్టలో భాగం అయిన గుడి నిర్మాణంను కొంత మంది త్రవ్వి పాడు చేశారని, త్రవ్విన రాళ్ల పై ఉన్న గుర్తులను పరిశోధన బందం సేకరించిందన్నారు. ఇక్కడ సడాలమ్మ, నాగులమ్మ, కొమ్మలయ్య దేవుళ్ళు ఉన్నట్లు బందం నిర్ధారణ చేసింది. మేడారం సమ్మక్క జాతర జరిగిన తిరుగు వారం ఈ జాతర నడుస్తుందన్నారు. ప్రభుత్వం ఈ జాతరని కూడా అభివధి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు మడే కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్, బిరస ముండా రీసెర్చ్ సెంటర్ సభ్యులు, కాక నవ్య, పాయం నందిని, కొమరం ధనలక్ష్మి, పాయం అక్షిత, కొర్నిబెల్లి సర్కార్, గొంది శేఖర్, బోలెబోయిన రాకేష్, గ్రామ పెద్దలు తొర్రెం సారయ్య , మడే అనుమయ్య, కోరితే పోచన్న తొరెం రాజులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్ర్రాల్లో బాలామృతం పంపిణీ



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని బెగులూరు మహాదేవపూర్ నాలుగవ అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలకు రాగిలడ్డు బాలామతం మహాదేవ్పూర్‌లో జెడ్పీటీసీ గుడాల అరుణ, బెగళూరు అంగన్‌వాడీ కేం ద్రాల్లో సర్పంచ్ ఆకుల సమ్మక్క, ఐసీ డీఎస్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న పౌష్టికారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బెగళూరులో స్వరూప సుజాత నాగలక్ష్మి అంగన్‌వాడీ టీచర్లు, మహాదేవపూర్‌లో 4వస్వరూప సుజాత నాగలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, 4వ కేంద్రం ఇన్‌ఛార్జ్ పిన్నింటి సుజాతలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆధ్వర్యంలో బడిబాట

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలంలోని గుంద్రాత్‌పల్లి, లక్ష్మపూర్ అంగన్‌వాడీ సెంటర్లలో శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ రాధిక హాజరయ్యారు. గ్రామంలో చిన్నారుల తల్లులతో కలిసి బడిబాట ర్యాలీ, అవగాహన నిర్వహించారు. మూడు సంవత్సరాలు పైబడిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని కోరుతూ ర్యాలీ కొనసాగింది. చిన్న పిల్లలకు అన్నప్రాసన, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీఓ రాధిక మాట్లాడుతూ అంగన్‌వాడీ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెంటర్ నుంచి అందే పౌష్టికాహారం పిల్లలకు, తల్లులకు వరమని పేర్కొన్నారు. రెండు సంవత్సరాలు దాటిన పిల్లల్ని అంగన్వాడి సెంటర్‌కు పంపించాలని, గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడి సెంటర్ కు వచ్చి ఆహారం తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్‌లు వేమునూరి వెంకటలక్ష్మి, బి.జయలక్ష్మి, అంగన్వాడీ ఆయాలు సత్తాబి, ఏఎన్ఎం విజయలక్ష్మి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

బొడ్రాయి గ్రామదేవతల ప్రతిష్టాపనకు విరాళం

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం కొత్తపల్లి (తండ) గ్రామంలో శ్రీలక్ష్మి- భూలక్ష్మి సమేత భువనేశ్వర స్వామి గ్రామదేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చల్లనారాయణరెడ్డి పాల్గొన్నారు. గ్రామదేవతల ప్రతిష్టాపనకు రూ.10వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు డోలి అర్జ య్యా, చీర్ల బాపురెడ్డి, లక్ష్మణ్, గ్రామ కమిటీ యూత్ అధ్యక్షులు అజ్మీర దేవా, గో గుల రాజేష్, కొండ రాము, రాజేశం, వేణు నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్లకు పశుగ్రాసం వితరణ



నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు వెళ్తర్లపల్లి క్రాస్ కు చెం దిన దుగ్యాల స్వరూప నర్సింగరావు దంప తులు శనివారం రూ. 8 వేలతో పశుగ్రాసాన్ని అందజేశారు. గోశాలకు పశుగ్రాసాన్ని అందజేసిన నర్సింగరావు-స్వరూప దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది

బహుజనుల రాజ్యాధికారమే మున్నూరు కాపు సంఘం లక్ష్యం



నవతెలంగాణ-మల్హర్‌రావు

బహుజనులు రాజ్యాధికారమే మున్నూరుకాపు సంఘము లక్ష్యమని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్య క్షుడు పెండెల సంపత్ అన్నారు. మం డల కేంద్రమైన తాడిచెర్ల లో మున్నూ రు కాపు సంఘం మండల అధ్యక్షులు భాద్రపు సమ్మయ్య అధ్యక్షతన శనివారం విస్తత మండల స్థాయి సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పెండేల సం పత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గండు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జంగిలి శ్రీని వాస్‌లు హాజరై మాట్లాడారు. ఒక కులం ఒకే సంఘం తెలంగాణ రాష్ట్రంలో రాబోవు కాలంలో బహుజనులను కలుపుకొని రాజ్యాధికారం వైపు పయ నించాలని సూచిం చారు. ఇందుకు గ్రామ స్థాయిలో సంఘాలు పటిష్టం కావాలన్నారు. గ్రామ స్థాయి, మండలాల విస్తత స్థాయి సమావేశాలు నిర్వహి ంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు మాందోట రాజబాబు, సుంకు రాము, బండారి నర్సింగరావు, ఇమ్మడిశెట్టి సాయి కుమార్. మీసాల సంపత్, రామిడి గట్టయ్య, గుమ్మడి రవీం దర్, మానపెల్లి లక్ష్మ య్య. సుంకు రాము, పడాల నారాయణ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామశాఖ అధ్యక్షులు మల్హర్‌రావు గ్రామ కమిటీ అధ్యక్షులు హర్ని సత్యనారాయణ, మల్లారం గ్రామ శాఖ అధ్యక్షులు మోత్కూరి చంద్రయ్య, చిన్న తుండ్ల కూర రవి. గాదంపల్లె వేల్పుల హనుమయ్య. పెద్దతుండ్ల కూసాల రవి, రుద్రారం చిగురు సది, చాట్ల పెల్లి పురుషోత్తం, ఐలి చంద్రయ్య. గుంటు తిరుపతి, తిక్క శ్రీకాంత్, సిద్దుల ఓదెలు. కామ బాపు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కుల బాంధవులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన ముల్కలా బాణమ్మ కుటుంబాన్ని జడ్పీటీసీ గుడాల శ్రీనివాస్ శనివారం రాత్రి కలిసి పరామర్శించి,, ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, డాక్టర్‌రమేష్‌రెడ్డి , పుప్పిరెడ్డి రంజిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామంలో అనారోగ్యంపాలైన లబ్ధిదారులకు శనివారం మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ స్థానిక సర్పంచ్ మందుల శిరీష, ఎంపీటీసీ చెంచు మనెమ్మలతో రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృషితో మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన బీటీ రోడ్డు పనులు

'నవతెలంగాణ' కథనానికి స్పందన



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలోని ఈరెంటీ గ్రామం నుండి కంచనపల్లి వరకు పిఎంజిఎస్‌వై 1043.10 లక్షల నిధులతో 12 కిలోమీటర్ల రోడ్డు వెడల్పు చేయాలని 2020 అక్టోబర్ 10న శంకుస్థాపన చేశారు. తర్వాత కాలంలో ఈరెంటి నుంచి గబ్బెట వరకు రోడ్డు వెడల్పు చేసి కంకర పరిచారు. గత రెండున్నర సంవత్సరాలుగా కంకర రోడ్డుపై ప్రయాణికులు వాహనదారులు ప్రయాణం చేయలేక నరకయాతన పడుతున్నారని మే 27న **'నవతెలంగాణ'లో కంకర పోశారు... బీటీ మరిచారు...** అని వార్త ప్రచురణ వచ్చింది. వార్తా ప్రచురణకు స్పందించిన రోడ్డు కాంట్రాక్టర్, అధికారులు ఇటీవల కాలంలో పనులు ప్రారంభించి బీటీ పోస్తున్నారు. బీటీ రోడ్డు ఫార్మేషన్ ప్రారంభించినందుకు ప్రయాణికులు వాహనదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలం తర్వాత అయినా పనులు ప్రారంభించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

జిలుకర వెంకన్నకు గౌరవ డాక్టరేట్



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కవి, రచయిత జిలుకర.వెంకన్నకు అరుదైన గౌరవం లభించింది. వెంకన్నకు అమెరికా ఫ్లోరిడాకు చెందిన ప్రముఖ యూనివర్సిటీ సోషల్ అవేర్నెస్ అండ్ యూనివర్సిటీ (సాపు) వెంకన్నకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఇటీవల జైపూర్‌లో నిర్వహించిన ఇండియన్ చాప్టర్ సమావేశంలో వర్చువల్ పద్ధతిలో ప్రధానం చేశారు. రాజనీతి శాస్త్రం, జర్నలిజంలో మాస్టర్ డిగ్రీలు సాధించిన వెంకన్న సాహిత్యం, సామాజిక సేవ చేస్తున్న కృషిని గుర్తించిన యునివర్సిటీ గౌరవ డాక్టర్ ప్రధానం చేసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పాట పాత్ర అంశంపై సమర్పించిన సిద్ధాంత వ్యాసం పరిగణలోకి తీసుకొని మాస్ కమ్యూనికేషన్‌లో అవార్డు ప్రకటించింది. వెంకన్నకు అవార్డు రావడం పట్ల కవులు, రచయితలు, కళాకారులు, పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకన్న శనివారం మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందన్నారు. డాక్టరేట్ రావడంతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.

నూతన గ్రామ పంచాయతీల అభివృద్ధి

నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నూతనంగా ఏర్పడిన వంగ సుదర్శన్ రెడ్డి నగర్, గోపాల్ నగర్ సర్పంచులు కోనేటి స్వామి, పర్వతం మధు ప్రసాద్ అధ్యక్షతన గ్రామపంచాయతీ సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ 2018 ఆగస్టు ఏడో తారీకు ఏర్పడిన నూతన గ్రామపంచాయతీలు 2023 నేటి వరకు అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథకాలతో గ్రామాలు అభివృద్ధి చెంది జిల్లాలోని పేరుగాంచడం జరిగిందన్నారు. వైకుంఠ ధామాలు, రాక్ గార్డెన్లు, నర్సరీ, సీసీ రోడ్స్ అండర్ డ్రైనేజ్ విద్యుత్ పోల్స్ వివిధ అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు.నూతనగ్రామపంచాయతీలు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దిలీప్ పంచాయతీ కార్యదర్శిలు రూబీనాసుల్తానా,కవిత,అంగన్వాడీ టీచర్ లక్ష్మి, భాగ్య, వివోఏ అంబిక, రూప, ఉప సర్పంచ్ చవాన్ నరేష్ వార్డు సభ్యులు కళ్యాణం అనసూయ, కృష్ణవేణి, మోతే రాజు మానుపాటి రజిత, రెడ్డెం రేణుక, బండి సంజీవరెడ్డి,వల్లాల ప్రవీణ, ప్రసన్న బొమ్మన నరసింహులు, అంగన్వాడీ టీచర్ హాజీరా బేగం యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణం ధనుంజయ్ కుమార్, బొడ్డు యాదగిరి రెడ్డి, కాసర్ల రవి, వంగ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం బసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బాలగోని పర్శరాములు ఇటీవలే మరణించడంతో ఆ కుటుంబాన్ని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ పరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో అడ్మిట్ నుండి ప్రతి విషయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపినప్పటికీ ప్రాణం దక్కలేదు. ఈ రోజు వారి గ్రామానికి వెళ్లి సర్పంచ్ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబసభ్యలను ఓదార్చారు. భవిష్యత్తులో తప్పక కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంజాల రాజు, బాలాగోని కిష్టయ్య, కుక్క సావుల రాంచంద్రం, బాలిరెడ్డి, పంజాల అంజయ్య, బాలాగోని అంజయ్య, ఉదయ్, అజయ్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్ల పంపిణీ

నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడంతో శనివారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో జిల్లా జడ్పీ వైస్ చైర్పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డిలతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్పర్సన్ పులిగిల్ల పూర్ణచందర్, వెటర్నరీ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపిన మహిళా నాయకులు



నవతెలంగాణ-జఫర్‌గడ్

నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శంకర్ నాయక్ శనివారం బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు గోలికవిత ఆధ్వర్యంలో టిఆర్ఎస్ మహిళా సంఘం నాయకులు, మహిళ మండల కార్యదర్శి రాధిక, మార్కెట్ డైరెక్టర్ సరిత, మహిళా నాయకురాలు లావణ్య ఎస్సైని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

కంప్యూటర్ వర్క్స్ ప్రారంభోత్సవం చేసిన జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో భూక్యా చిట్టి బాబు నూతనంగా పెట్టిన జోషిక శ్రీ కంప్యూటర్ వర్క్స్ (కంప్యూటర్ డిజైన్స్, మగ్గం వర్క్, టైలరింగ్) షాప్‌ను శనివారం మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ షాప్ దిన దిన ప్రవర్ధమానమై బయ్యారం మరియు చుట్టు పక్కల గ్రామాల ప్రజల అభిమానాన్ని చూరగొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూక్యా రమేష్, రామారావు, శంకర్, చందు, లక్ష్మణ్ బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పామాయిల్ తోట దగ్ధం



నవతెలంగాణ-నర్సింహులపేట

మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం బొజ్జన్నపేట గ్రామంలో ప్రమాదవశాత్తు పామాయిల్ తోట దగ్ధమైంది. గ్రామానికి చెందిన కందుల దామోదర్ రెడ్డి ఏడు ఎకరాల వ్యవసాయ భూమిలో మూడు సంవత్సరాల క్రితం పామాయిల్ సాగు చేశాడు. తోట పక్క రైతు మొక్కజొన్న కర్రలకు నిప్పుపెట్టగా ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించాయని తోటలోని 70 చెట్లతో పాటు డ్రిప్ పైపులు మంటల్లో పూర్తిగా కాలిపోయాయని తనకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

మంచి మనసు చాటుకున్న ఎస్ఐ రమాదేవి



నవతెలంగాణ-బయ్యారం

పోలీస్ డిపార్ట్మెంట్ అనగానే ఒక రకమైన భయం ఆందోళన కొంత మంది మనుషుల్లో కలుగుతూ ఉంటుంది. ఎల్లప్పుడూ శాంతి భద్రతను కాపాడడంలో భాగంగా కొన్నిసార్లు కఠినంగా వ్యవహరిస్తూ ఉంటారని కొంత మంది కనిపిస్తూ ఉంటుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్‌గా చెబుతున్న పదాలకు చక్కటి ఉదాహరణగా బయ్యారం మండలం సబ్ ఇన్స్పెక్టర్ మాళోత్ రమాదేవి ఉదాహరణగా కనిపించారు. మండలంలో మతిస్థిమితం సరిగాలేని ఒక మహిళ తిరుగుతుందని సమాచారం తెలుసుకుని ఒక మహిళ ఈ పరిస్థితులలో ఉండడం చాలా ప్రమాదకరమని ఎలాగైనా ఆమె సురక్షితంగా ఉండాలని ఆలోచించి అన్నా ఫౌండేషన్ అనే సంస్థ ద్వారా ఆమెకి ఆసుపత్రిలో చికిత్స అందించి వారి కుటుంబీకుల దగ్గరకు పంపించాలని శ్రమించారు. ఇలాంటి మంచి మనసు చాటుకున్న బయ్యారం మండల సబ్ ఇన్స్పెక్టర్ రమాదేవి, అన్నా ఫౌండేషన్ సంస్థ చైర్మన్ శ్రీనివాస రావుకు మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎస్ఐ రమాదేవి మాట్లాడుతూ ఒక కేసు విషయంలో మండలంలోని గంధపల్లి వెళ్లగా అక్కడ ఒక మతిస్థిమితం లేని ఒక మహిళ ఎండలో కాళ్లకు చెప్పులు లేకుండా బొబ్బలు ఎక్కి ఆమె ఏమి తినకుండా వివరాలు చెప్పకుండా చాలా కోపంతో గట్టి గట్టిగా అరుస్తూ ఉందని, గత 2 రోజుల నుంచి ఇక్కడే తిరుగుతుందని చుట్టుపక్కన జనాలు చెప్పడంతో వెంటనే ఆమెను పోలీస్ వాహనంలో పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి అన్నం పెట్టించి, ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్ శ్రీనివాస్ రావ్‌కు సమాచారం ఇవ్వగా వారి ఆధ్వర్యంలో ఆ మహిళతో మాట్లాడగా తన పేరు ఉమారాణి, తనది భద్రాచలం అని చెప్పిందని, ఆ తరువాత ఆ మహిళను అన్నం ఫౌండేషన్ వారికి అప్పగించిడం జరిగిందని తెలిపారు.

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జీపీలకు మహర్దశ : మంత్రి



నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యానికి ప్రాధాన్యత దక్కిందని, తెలంగాణ పల్లెల్లో గ్రామీణ ప్రాంత ప్రజలకు సుపరిపాలన అందుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని హరిజన కాలనీలో రూ 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. అనంతరం హరిజన కాలనీ గ్రామ సర్పంచు బుర్కు కుమారస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుచున్నదని అన్నారు. స్వరాష్ట్రంలో గ్రామ స్వరాజ్యాన్ని ఆవిష్కరించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. ప్రజా భాగస్వామ్యంతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన చేరుకున్నదని. సీఎం కెసిఆర్ అధ్వర్యంలో గ్రామ పంచాయతీలకు మహర్దశ వచ్చిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చారిత్రాత్మకంగా ప్రగతి పథంలో పల్లెలు నడుస్తున్నాయని. మౌలిక సదుపాయాలతో గ్రామాల్లో సకల సౌకర్యాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. ఉమ్మడి పాలనలో అధోగతిలో గ్రామాలు ఉండేవని. విధులు, నిధులు ఉండేవి కావని. గ్రామ పంచాయతీలకు భవనాలకు కూడా దిక్కు లేని పరిస్థితి దాపురించిందన్నారు. అంతదుర్భర పరిస్థితుల నుండి సీఎం కెసిఆర్ వచ్చాకే, దేశానికి పట్టుగొమ్మలుగా మన పల్లెలు మారాయని. అప్పుడు. ఇప్పుడు గ్రామాలు ఎట్లా ఉన్నాయి? అనే విషయాన్ని ప్రజలు నెమరు వేసుకోవాలని సూచించారు. 60 ఏళ్ల ఉమ్మడి పాలనలో మన ప్రాంతం అభివృద్ధి జరగక వెనుకబడిపోయిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ప్రతి సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకి అందాలని సంస్కరణలు చేపట్టారని వివరించారు. మాతండాలో, గూడాల్లో మా రాజ్యం అన్న లంబాడీ, ఆదివాసిల కోసం 3,146 తండాలు, గూడాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కెసిఆర్‌కు దక్కిందని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్ స్మూరి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్,తహసిల్దార్ భూక్య పాలసింగ్ నాయక్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, ఎంపీటీసీ బెల్లీ సోమయ్య, ఉపసర్పంచ్ వల్లపు రవి సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సగం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే..?

రైతుల ఖాతాల్లో జమ కానీ డబ్బులు - లారీకి 10,000 చెల్లిస్తున్న రైతులు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇంకా సగం ధాన్యం మగ్గుతూనే ఉంది. ప్రధానంగా గోవిందరావుపేట చల్వాయి పసర దుంపలగూడెం కేంద్రాల్లో ఇంకా పావుభాగం ధాన్యం ఉండగా ప్రాజెక్టు నగర్ రాఘవపట్నం నేతాజీ నగర్ ఐకెపి, జిసిసి కొనుగోలు కేంద్రాల్లో సగానికి పైగా ధాన్యం నిలువలు పేరుకుపోయి ఉన్నాయి. కొంత ధాన్యం కాంటాలు వేయక ఉండగా మరికొంత ధాన్యం కాంటాలు వేసి రోజుల తరబడి లారీల కోసం ఎదురుచూస్తున్న సంఘటనలు నెలకొన్నాయి. వర్షానికి తడుస్తాయేమోనని రైతులు కాంటాలు వేసిన బస్తాలను నెట్లుగా వేసి కవర్లు కప్పి ఉంచారు. ఒక్కో లారీకి పదివేల రూపాయలు అదనంగా చెల్లిస్తేనే లారీ వస్తుందని లారీ అసోసియేషన్ సందట్లో సడే మియా అన్నట్లు ప్రవర్తిస్తుండగా దిక్కులేని స్థితిలో తోచక రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ధాన్యం తరలించిన రైతులకు నెల దాటిన డబ్బులు ఖాతాల్లో జమ కాక ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం పండించినంత కాలం ఇప్పటివరకు ఇంతటి ఇబ్బందులను చూడలేదని వద్ద రైతులు వాపోతున్నారు. రైతులు డబ్బులు చెల్లించి లారీలు పెట్టుకోవడం వ్యవసాయ రంగం చరిత్రలో తొలిసారిగా చూస్తున్నానని రైతులు అంటున్నారు. ముందు ముందు వ్యవసాయంలో ఇంకెన్ని అరాచకాలు దోపిడీలు చూడాల్సి వస్తుందోనన్న భయం వెంటాడుతోందని అనుభవ రైతులు తెలుపుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు అసలే పట్టదు అధికారులకు అంతకన్నా పట్టదు ప్రభుత్వానికి వ్యవసాయమే తెలియదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు దిగాలుతో తెలుపుతున్నారు. గతంలో అకాల వర్షాలతో ఇబ్బందులు పడిన రైతులు ఇప్పుడు కాలం సమీపించడంతో వాతావరణం మబ్బులుగా ఉండడంతో కుదేలవుతున్నామని తెలుపుతున్నారు. ఈ రబీలో కాస్త తెగుళ్ల తగ్గి ధాన్యం పండిందన్న మాటే గాని ఆ ఆనందం రైతు కళ్లల్లో ఎంతోసేపు లేదు. రైతులు ఇబ్బంది పడుతుంటే మరో పక్క ప్రభుత్వం రైతు దినోత్సవానికి లక్షలు ఖర్చు చేసి నిర్వహించడం ఏమి సాధించిందని రైతులు ప్రశ్నిస్తున్నారు. లక్షల కోట్ల రూపాయలు రైతు దినోత్సవం పేరుతో వృథా చేయడం తప్ప రైతుకు ఒరిగింది ఏమీ లేదని అంటున్నారు. రైతు వేదికల పక్కన కుప్పలు తెప్పలుగా పడి ఉన్న ధాన్యం రాశులు మంత్రుల కళ్లకు అధికార యంత్రాంగం కళ్లకు కనిచడం లేదా అని రైతాంగం ప్రశ్నిస్తోంది. మరో 15 రోజుల వరకు ధాన్యం పూర్తిగా తరలించే అవకాశం లేదని కొనుగోలు కేంద్రాల అధికారులు మరియు రైతులు తెలుపుతున్నారు అంటే మళ్ళీ వర్షంలో ధాన్యం తడిసి ముద్దవాల్సిందే నన్న భయం రైతులను వెంటాడుతోంది. మరో వారం పది రోజుల్లో ఖరీఫ్ పంటకాలానికి రైతులు నార్లు పోసుకునే సమయం ఆసన్నం అయితుంది. ఈ దశలో ఇంకా రబీ ధాన్యం అమ్ముడుపోకపోవడం రైతు పాలిట శాపంగా మారుతోందని అంటున్నారు.

రైతుకు ఇలాంటి దుస్థితి నా జీవితంలో చూడలేదు :

సురపనేని చిన్న, చల్వాయి రైతు



గత 60 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్న ఇలాంటి దుర్భర పరిస్థితులను నా జీవితంలో ఎన్నడూ చూడలేదని చల్వాయి రైతు సురపనేని చిన్న అంటున్నారు. ఒక లారీకి పదివేల రూపాయలు రైతు చెల్లించి లారీ తీసుకువచ్చి లోడు చేయించి మిల్లుకు పంపించి మిల్లు యాజమాన్యం విధించిన తరుగును భరించి నెలల తరబడి అమ్మిన ధాన్యం డబ్బులు ఖాతాలు జమ కాక ఇబ్బందులు పడడం వ్యవసాయం ఇంత దుర్భరంగా మారుతుందని కలలో కూడా ఊహించలేదని అంటున్నారు. దీనంతటిని కారణం ప్రభుత్వమే అని, మంత్రులు వ్యవసాయం గురించి పూర్తిస్థాయిలో పట్టించుకోకపోవడం వల్లే రైతుకు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. భవిష్యత్తులో భవిష్యత్తు తరం వ్యవసాయం చేయలేరని ఇబ్బందులు పడలేదని భవిష్యత్తు పరిస్థితి తలచుకుంటేనే భయం వేస్తుందని అన్నారు.

కల్లాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-గోవిందరావుపేట

కళ్లల్లో, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి అని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శనివారం మండలంలోని రాఘవపట్నం గ్రామంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో రైతుల కల్లాల్లోని ధాన్యం పరిశీలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి మరియు ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క పరిశీలించి మాట్లాడారు. సీజన్ దగ్గర పడుతున్న ఇంకా ధాన్యం కొనుగోలు, తరలింపు జరగలేదని వెంటనే కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసినా తరలించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను సరైన సమయానికి కొనేనాథుడు లేక అన్నదాతలు లబో,దిబోమంటున్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు కనీసం నష్ట పరిహారం ఇవ్వకుండా పంట ఇన్సూరెన్స్ డబ్బులు కూడా దోచుకుతింటూ, రైతన్నను చావు దెబ్బ తీస్తున్నారని అన్నారు. పంట పెట్టుబడికి అప్పులు చేసి పంట పండిస్తే, చివరికి ఆ పంటను అమ్ముకునే సమయంలో సరైన సమయానికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం భద్రపరుచుకువడానికి సరైన వసతులు కల్పించక, తరుగు పేరుతో రైతుని దగా చేస్తున్న మిల్లర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయకుండా, అకాల వర్షాలతో అతలాకుతలం అవుతున్న రైతుకు ఆపన్న హస్తం అందించకుండా, ధాన్యం రవాణా చేయడానికి వాహనాలు కాంట్రాక్టు ఒకరికె ఇస్తూ, ధాన్యం సరఫరా చేయకుండా, ఇసుక రవాణా చేస్తూ, వాహనాల చుట్టూ రైతులు కాళ్లరిగేల తిరిగిన కూడా కనికరించకుండా, రైతున్నల దగ్గర అదనపు డబ్బులు తీసుకుంటూ దగా చేస్తున్న కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోకుండా, ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వాలు దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొంటూ రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతున్నారని అన్నారు. ప్రజల కష్టాలను, నష్టాలను, అంచనా వేసి ప్రభుత్వంతో నష్ట పరిహారం ఇప్పించాల్సిన అధికారులు అధికార పార్టీ ఉత్సవాలకు, సమావేశాలకు జనాల్ని తరలిస్తూ బానిసలుగా బ్రతకడం నిజంగా ప్రజాస్వామ్యానికి సిగ్గు చేటని అన్నారు. రైతు లేనిదే రాజ్యంలేదు, అలాంటి అన్నదాత ఈరోజు పుట్టెడు కష్టాల్లో ఉంటే ఆదుకోవాల్సింది పోయి ఉత్సవాల్లో పాల్గొనడం అత్యంత అమానవీయ చర్య అని అన్నారు. అందరి కడుపు నింపే రైతన్న ఈరోజు పండించిన పంటను అమ్మలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పంట పెట్టుబడి కోసం అప్పులు తెచ్చిన రైతన్న ఆ అప్పులు తీర్చలేని స్థితిలో ఉంటే పరమర్శించాల్సిన ప్రభుత్వాలు సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఇది ప్రజా స్వామ్యమా లేక కీచక రాజ్యమా? అని ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు కేంద్రాల్లో నిలువ ఉన్న ధాన్యపు బస్తాలను వాహనాలను సమకూర్చి తరలించాలని, తరలించిన ధాన్యం యొక్క డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని, వచ్చే ఖరీఫ్ సీజన్ దగ్గరగా ఉండడం వల్ల పంట పెట్టుబడి కోసం వెంటనే పంట రుణాలు రైతన్నకు అందజేయాలని, పంట రుణమాఫీ కూడా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, కోరం రామ్మోహన్, ఈక శేషు, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

దొంగ బాబాకు దేహశుద్ధి



నవతెలంగాణ-తొర్రూరు

క్షుద్ర పూజలతో ఆరోగ్యాలు బాగు చేస్తానని మహిళలను నమ్మించి నగ్న వీడియోలు, ఫోటోలు తీసి బ్లాక్మెయిల్ చేస్తున్న దొంగ బాబాను శనివారం తొర్రూరులోని మహిళా సంఘాల మహిళలు పథకం ప్రకారం వాళ్ళ పని పట్టుకున్నారు. దేహశుద్ధి చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తొర్రూరు డివిజన్ పరిధిలోని పెద్ద వంగర మండలానికి చెందిన యాకయ్య (40) అలియాస్ శ్రీను బాబా అవతారం వ్యక్తి మహిళలకు తాయత్తును కట్టి, క్షుద్ర పూజలు చేసి ఒంట్లో ఉన్న జబ్బులను నయం చేస్తానని నమ్మ పలికి మహిళలను వశపరచుకొని వారిని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తూ పబ్బం గడిపే వాడని తెలిపారు. తొర్రూరు బస్టాండులో మహిళలు రెక్కి నిర్వహించారు. సదరు దొంగ బాబా బయటికి రావడంతో నలువైపులా ఉన్న మహిళలు అతనిని పట్టుకొని చితకబాదారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవ తెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన కే సదాశివ చారి అనే వ్యక్తి అనారోగ్యంతో ఇటీవల మతి చెందగా శనివారం ఎమ్మెల్యే సీతక్క, సదాశివ చారి కుటుంబ సభ్యులన పరామర్శించి ఓదార్చారు. ఇంటికి పెద్ద దిక్కు అయిన సదాశివ చారి మతి తీరని లోటని అన్నారు. చారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, కోరం రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామ స్వరాజ్యం : మంత్రి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

సీఎం కేసీఆర్ పాలనా దక్షతతో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు.మండలంలోని పెద్ద మంగ్యా తండా, కంటాయపాలెం గ్రామాల్లో ఒక్కో పంచాయతీకి రూ.20 నిధులు వెచ్చించి నిర్మించిన పంచాయతీ భవనాలను స్థానిక సర్పంచ్‌లు జాటోత్ శారద రమేష్, నరెడ్ల శ్రీపాల్ రెడ్డిలతో కలిసి మంత్రి దయాకర్‌రావు ప్రారంభించారు. కంటాయపాలెం గ్రామంలో రూ.41.66 కోట్లు, పెద్దమండ్య తండాలో రూ.6.56 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, పరిపాలనా సౌలభ్యం కోసం నాలుగేండ్ల కిందట 500 జనాభా కలిగిన పల్లెలు, తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణానికి నిధులను మంజూరు చేసిందన్నారు.పల్లెలో మరింత మెరుగైన పాలన అందించేందుకు పంచాయతీలకు శాశ్వత,పక్కా భవనాలను నిర్మిస్తుందని తెలిపారు. ఒక్కో భవనానికి రూ.20లక్షలు వెచ్చించి నిర్మించిన పంచాయతీ భవనాల్లో, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక గదులు, సమావేశాల కోసం పెద్దహాల్, అత్యాధునిక వసతులు, హైటెక్ హంగులతో అన్ని వసతులు కల్పించామన్నారు. ఈ సమావేశంలో తొర్రూరు ఆర్డీవో రమేష్ బాబు, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగంపల్లి శ్రీనివాస్,తహసిల్దార్ నాగేంద్రప్రసాద్ ఎంపీడీవో సింగారపు కుమార్, ఎంపీటీసీలు పల్లె దేవమ్మ,బత్తుల మల్లమ్మ,పిఎసిఎస్ డైరెక్టర్ జాటోత్ టికు నాయక్, ఎంపీవో గౌస్,ఏపీవో పార్థసారథి, జిపి భూదాత టికు, కిషన్ నాయక్, పంచాయతీ కార్యదర్శి నీరజ, నాయకులు కుర్ర శ్రీనివాస్ గౌడ్,గోసంగి భాస్కర్, జాటోత్ యాకేష్, ధర్మాలింగా, వెంకన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో జీపీ కార్మికురాలు మృతి



నవతెలంగాణ-పెద్దవంగర

గ్రామ పంచాయతీ కార్మికురాలిగా పని చేస్తున్న మండల కేంద్రానికి చెందిన జలగం లచ్చమ్మ (55) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. గత ఇరవై ఏళ్లుగా జీపీ కార్మికురాలిగా పనిచేస్తూ, జీవనం సాగిస్తుంది. విషయం తెలుసుకున్న మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, లచ్చమ్మ పార్థీవ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీరామ్ రాము, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, వార్డు సభ్యులు చిలుక రజిత, చెరుకు యాకయ్య, ధర్మారపు యాకయ్య, మాజీ ఎంపీటీసీ జలగం బక్కమ్మ, మాజీ వార్డు సభ్యులు చిలుక బిక్షం, ఈదురు వెంకన్న, రజిత, ఎల్లమ్మ తదితరులు ఉన్నారు.

హామీలను ప్రశ్నిస్తే దాడులు చేస్తారా..?

సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబాబాద్

పాలకుల హామీలను ప్రశ్నిస్తే ప్రభుత్వ అధికారులు ధర్మ దండన పేరుతో దాడి చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ విమర్శించారు. శనివారం సీపీఎం పట్టణ కార్యకర్తల సమావేశం తోట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాలకులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజలు ప్రశ్నిస్తే ప్రభుత్వంనిర్బంధా దండనీతిని సాగిస్తుంది అన్నారు. చరిత్రలో పాలకుల నిరంకుశత్వాన్ని ఎదుర్కొనీ విజయం సాధించాము అన్నారు. రాజ్యం నిర్బంధాన్ని సంఘటితంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. వ్యక్తి సుగుణాలు కలిగి ఉండాలని తెలిపారు. ప్రజలు గుర్తించిన తర్వాత ప్రభుత్వం దాడి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉండాలన్నారు. సంపన్నుల స్వార్థం కోసం ఉండరాదని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్, సురేష్ నాయక్, ప్రియాంక,సూరబోయిన రవి,సునీత, చిగురుపాటి ఉపేందర్, కొమ్ము శ్రీనివాస్, వెంకటాద్రి విటల్, మంజుల, రమేష్, నాగజ్యోతి, శ్రీనివాస్, మచ్చ వెంకన్న, రమ, ఇందిర, అనుష పాల్గొన్నారు

కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్



నవతెలంగాణ-తొర్రూరు

లోక్ అదాలత్ ద్వారా వివిధ రకాల కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్టా సరిత అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాజీమార్గమే రాజమార్గమని తెలిపారు. కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకోవడం ద్వారా ఎంతో విలువైన సమయాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. ఈ జాతీయాలోక్ అదాలత్‌లో 80 క్రిమినల్ కేసుల ద్వారా మూడు లక్షల 31 వేల 110 రూపాయల జరిమానా, మరో 82 క్రిమినల్ కేసులు రాజీ అయినాయని, 10 ఎక్సైజ్ క్రిమినల్ కేసుల ద్వారా 35వేల రూపాయల జరిమానా, ఒకటి చెక్ బౌన్స్ కేసు, 11 క్రిమినల్ పిట్టి కేసుల ద్వారా 4900 జరిమానా, 22 బ్యాంకు రికవరీ కేసుల ద్వారా ఐదు లక్షల 68 వేల 400 రూపాయలు మొత్తంగా 206 కేసులు పరిష్కారమైనాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు డి.నాగేశ్వర్, లీగల్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎం.అశోక్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.లాలు, తొర్రూరు సిఐ సత్యనారాయణ, ఎస్సై లింగారెడ్డి, పెద్ద వంగర ఎస్ఐ రాజు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిపాలన సంస్కరణలతో ప్రజలకు మేలు

ఎంపీపీ, జెడ్పీటీసీ రాజేశ్వరి, జ్యోతిర్మయి



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలో పరిపాలన సంస్కరణలు అమలు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, తహశీల్దార్ రమేష్ బాబు అన్నారు. శనివారం మండల వ్యాప్తంగా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల్లో తెలంగాణ సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మతో కలిసి మాట్లాడుతూ.. ప్రభుత్వ వ్యవస్థలను ప్రజలకు మరింత చేరువ చేయడం ద్వారా సుపరిపాలన అందుతుందని రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాలు మండలాలు గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసిందన్నారు. తద్వారా ప్రజలకు దూర భారం తగ్గడమే కాకుండా పరిపాలనపరమైన పర్యవేక్షణ సులభతరం అవుతుందని గ్రహించిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో నూతనంగా ఏర్పడిన పెద్దవంగర మండలం అభివద్ధిలో శరవేగంగా దూసుకుపోతుందన్నారు. అభివద్ధి పనుల కోసం అత్యధికంగా నిధులు కేటాయిస్తూ, ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి మంత్రి ఎర్రబెల్లి ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పోచంపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి ఎల్లమ్మ కు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్, మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి, సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి యాదగిరి రావు, ముత్తినేని శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, బంధు వెంకన్న, బానోత్ వెంకన్న, సలిదండి సుధాకర్, దుంపల సమ్మయ్య, సర్పంచ్లు చింతల భాస్కర్, ధరావత్ భీమా, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, బానోత్ రవీందర్ నాయక్, బోనగిరి లింగమూర్తి, కూకట్ల వీరన్న, రైతు కోఆర్డినేటర్లు పాకనాటి ఉపేందర్ రెడ్డి, మల్లికార్జున చారి, ఈరెంటి శ్రీనివాస్, అనపురం రవి, ఆర్ఐ భూక్య లష్కర్, పసుపులేటి వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి యూత్ సభ్యుల చేయూత



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రానికి చెందిన జంగా వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో గల రెయిన్‌బో యూత్ వారి తరపున యూత్ అధ్యక్షుడు అంకం రాజుతో పాటు యూత్ సభ్యులు శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యంతో పాటు నిత్య అవసర వస్తువులను కుటుంబ సభ్యులకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో భోగం అనూప్, రవి గౌడ్, రాజేందర్, అక్తర్, విరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీలలో ఆద్యశ్రీకి మెడల్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలోజరిగిన జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో నగరానికి చెందిన ఆద్యశ్రీ బ్రంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసినఅభినందనసభలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ వరంగల్ జిల్లాకార్యదర్శి పూజారి అశోక్‌బాబు మాట్లాడుతూ అనంతపురంలో జరిగిన మినీ జూనియర్ అండర్-13 సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన లింగం ఆద్యశ్రీ బ్రంజ్ మెడల్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలన్నారు. ఈసందర్భంగా ఆద్యశ్రీని అశోక్ బాబు, పాఠశాల ప్రిన్సిపల్ సరితా రెడ్డి, తదితరులు అభినందించారు.

జర్నలిస్టుల ఇండ్లకు నీటి సౌకర్యం కల్పించిన నాయకులు



నవతెలంగాణ-రాయపర్తి

మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు రాయపర్తి మండలసీనియర్ జర్నలిస్టులకు ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మిస్తుండగా ఇండ్ల నిర్మాణానికి నీటి కొరత ఏర్పడడంతో మంత్రి ఆదేశాల మేరకు శనివారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, రాయపర్తి గ్రామ సర్పంచ్ గారె నర్సయ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ సురేందర్‌రావు బోరు వేసి నీటి సౌకర్యాన్ని కల్పించారు. అనంతరం మండలంలోని మహబూబ్ నగర్ గ్రామానికి వెళుతున్న మంత్రి జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిం త్వరగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ పురుషోత్తమును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బిల్లా సుభాష్ రెడ్డి, ఐత రాంచందర్, ముద్రబోయిన సుధాకర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

వీవోఏలకు ఎమ్మెల్యే చీరల పంపిణీ



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండలానికి చెందిన 42 వీవోఏ లకు హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ రవీందర్ రావు, ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్పర్సన్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు వినుకొండ శంకరాచారి సుధా దంపతుల కూతురు త్రిష కిరణ్ వివాహ వేడుకలు శనివారం ఎస్ వీ కేకే ఫంక్షన్ హాల్ లో జరిగాయి. నరసింహుల పల్లె గ్రామానికి చెందిన ముసుకు పుష్ప నారాయణ రెడ్డిల కుమారుడు తిరుపతి నవ్య వివాహ వేడుక పరకాల ఆర్ఆర్ గార్డెన్లో జరిగింది. ఈ వేడుకలకు వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సి ఎం కేసీఆర్ వికలాంగుల సంక్షేమం కోసం రూ.3016లు నుండి రూ.4016లకు పెంచి ఆదుకోవడం హర్షణీయం అని గోరుగుట్ట తండా సర్పంచ్ బానోతు వెంకన్ననాయక్ అన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సహృదయ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నగరంలోని సహృదయ ఆశ్రమంలో ఆర్‌పీఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరిగోమూల స్నేహలత జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 80 మంది వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం స్నేహలత మాట్లాడుతూ నిరాశ్రయులైన వృద్ధులకు ఒకపూట భోజనం అందించడంఎంతోసంతృప్తిగా ఉందని అవకాశం కల్పించిన ఆశ్రమ నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి సంజీవరావు, బొచ్చు రత్నపాల్, సరిగోముల శైలజ, సరిగముల రంజిత్ కుమార్, రేణిగుంట్ల శ్యాంసుందర్, పెండ్యాల లక్ష్మణరావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండ గ్రామానికి చెందిన పట్టాపురం క్రిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మతిచెందగాశనివారం మృతుని కుటుంబ సభ్యులను సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్య, నాలుగవ వార్డ్ మెంబర్ జుట్టుకొండ మాధవి, పట్టాపురం వెంకట్‌రాజు, దాడిరవి, నాగయ్య, కుమార్, చిన్న రంగయ్య, మధుకర్, వినయ్, సురేష్, దేవేందర్, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని ధర్మారావు పేట గ్రామంలోశ్రీరామలింగేశ్వరస్వామి, సహిత రామాలయం, శివాలయం తోపాటు విగ్రహ ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెద్ది దంపతులు హాజరై ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, జెడ్పీటీసీ బత్తిని స్వప్న శ్రీనివాస్, కాంట్రాక్టర్ దుగ్యాల పాపారావు, రైతు సమన్వయ సమితి రాష్ట్ర నాయకులు రాయుడి రవీందర్‌రెడ్డి, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య, సర్పంచ్ వెన్ను శృతి పూర్ణచందర్, ఎంపీటీసీ బలగూరి విజాకర్, తదితర నాయకులు ఉన్నారు.

జిల్లా మత్స్యశాఖ అధికారికి సన్మానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నేరెళ్ల వేణు మాధవ్ కళా ప్రాంగణములో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడ్ స్టాల్స్ ను సందర్శించిన వరంగల్ జిల్లా మత్య శాఖ అధికారి నరేష్ కుమార్ నాయుడుని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా పుష్పగుచ్చము అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఎంజీఎంలో రోగులకు మజ్జిగ పంపిణీ



నవతెలంగాణ-మట్టెవాడ

యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ అత్యవసర చికిత్స విభాగ ప్రాంగణంలో రోగులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి కుసుమ సతీష్‌బాబులుపాల్గొని రోగులకు మజ్జిగ వితరణ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాల్లో భాగంగా సుమారు 1000 మందికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందని, ముఖ్యులుగా పాల్గొన్న బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాకం హరిశంకర్, శ్రీనివాసరాజు, బొట్టు కమలాకర్, అలువుల పద్మ, చెన్నూరి వంశీ, ఉప్పుగల్ల నరేష్, రాకేష్, చిలువేరు రాజేందర్, ఒంటెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులకు తరలిన బీఎస్‌పీ మహిళ నేతలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కరీంనగర్ లో రెండు రోజులపాటు జరుగుతున్న బహుజన్ సమాజ్ పార్టీ ఉత్తర తెలంగాణ మహిళ రాజకీయ శిక్షణ తరగతులకు శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గ మహిళా కన్వీనర్ సోమలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు భారీగా తరలి వెళ్లారు. ఈసందర్భంగా సోమ లక్ష్మి మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశం మేరకు రాష్ట్రంలో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు కరీంనగర్‌లో రెండు రోజులపాటు మహిళలకు పార్టీ రాష్ట్ర మహిళా కన్వీనర్ శిరీషఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత పరిస్థితి, ఇతర పార్టీలు అవలం బించే పద్ధతులు,ఉద్దేశాలు పూర్తిగా వివరించి పార్టీలోని మహిళా క్యాడర్ ను బలోపేతం చేసేందుకే శిక్షణ తరగతుల ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు.

గ్రామ స్వరాజ్యం ద్వారానే రామ రాజ్యం ఏర్పాటు : ఎర్రబెల్లి



నవతెలంగాణ-రాయపర్తి

గ్రామ స్వరాజ్యం ద్వారానే రామరాజ్యం సాధ్యమవుతుందని, భారతదేశ ప్రగతికి గ్రామాలే పట్టుగొమ్మలని, పరిపాలనా వికేంద్రీకరణ ద్వారా ప్రజల భాగస్వామ్యం పెంపొందించాలని గాంధీజీ తెలుపగా సీఎం కేసీఆర్ అదేసిద్ధాంతాన్ని పాటిస్తున్నారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ఉన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం సుపరిపాలన దినోత్సవాని నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్‌లో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి ఎర్రబెల్లి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ గ్రామప్రజలు నాఆత్మ మిత్రులని పేర్కొన్నారు. వారి రుణం తీర్చుకోవడానికి కోట్ల రూపాయల నిధులు అభివృద్ధి పనుల కోసం కేటాయించినట్లు తెలిపారు. వారిని స్వయంగా కలవడానికి గ్రామ పంచాయతీ భవనాన్నిప్రారంభోత్సవం చేయడాని కి విచ్చేసినట్లు చెప్పారు. వ్యక్తిగత అభివృద్ధి ముఖ్య కాదని సమాజం అభివద్ధి అత్యంత ముఖ్యమని తెలిపారు. పరిపాలన వ్యవస్థ బాగుంటేనే భవిష్యత్ తరాలకు బంగారు పాటలు వేసిన వారమవుతామని వ్యాఖ్యానించారు. గతంలో మహబూబ్ నగర్ గ్రామానికి వస్తే సరైన రోడ్డులేక ఇబ్బంది పడే దుస్థితి ఉండేదని తెలిపారు. పదేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడుమట్టి పోయలేదని కేసీఆర్ వచ్చాకే అభివృద్ధి జరిగిందన్నారు. రైతులకు సాగునీటి కోసం దెబ్బలుపడ్డ, కేసులపాలైన అని గతవిషయాన్ని గుర్తుకు చేశారు. నీళ్లు ఇచ్చిన మహాభావుడు కేసీఆర్ అని కొనియాడారు. గ్రామంలో 92 కోట్లతోపనులు చేశామని మిషన్ భగీరథకు రూ.1కోటి, సీసీరోడ్లకు రూ.40 లక్షలు, దోనబడ్డ రోడ్డుకు రూ.80 లక్షలు, గ్రామం నుంచి ల్యాబర్తికి రూ.66 లక్షల బీటీ రోడ్డు, కమ్యూనిటీ హాల్ కోసం రూ.20లక్షలు, బీరప్ప గుడికి రూ.5 లక్షలు, గణేష్ కుంట తండా రోడ్డుకు రోడ్డు 2 కోట్లు, జీపీ భవనానికి రూ.30 లక్షలు కేటాయించగా 755 మందికి రైతుబంధు, రూ.18 లక్షల కళ్యాణ లక్ష్మి, 8 రైతులకు రైతుబీమా ఇచ్చామన్నారు. కేసీఆర్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి వ్యక్తికి ఉందన్నారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, పల్లెప్రకతి, నర్సరీలు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు ఉచిత కుట్టు మిషన్ నేర్పించి ఉద్యోగాలు ఇస్తాము అని హామి ఇచ్చారు. తదుపరి గ్రామంలో ద్విచక్రవాహనంపై కలియతిరుగుతూ ప్రజల బాగోగులను తెలుసుకున్నారు. డంపింగ్ యార్డ్, స్మశాన వాటికను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగుకుమార్, తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్, సర్పంచ్ గాదె హేమలతరవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ రజిత వీరన్న, ఎంపీఓ రాంమ్మోహన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నరసింహనాయక్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్‌రావు, ఉప సర్పంచ్ లక్కంసురేష్, పార్టీ నాయకులు, ప్రజా ప్రతి నిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బీ కాలేజీ ఆర్థిక కుంభకోణాలపై ఆడిటింగ్ జరగాలి : బక్క జడ్సన్



నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్‌లోని లాల్‌బహదూర్ కళాశాల ఆర్థిక కుంభకోణాలపై సోషల్ ఆడిటింగ్ జరగాలని బక్కా జడ్సన్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు గత ఎనిమిదేళ్లలో కళాశాల అభివృద్ధి నిధులు ప్రత్యేక రుసుం ఖాతాలు యూజీసీ నిధులను ఎటువంటి భయం లేకుండా కళా శాల మునుపటి కార్యదర్శులు దారి మళ్లించారని ఆరోపించారు. ఈ నిధులను మళ్ళించడం ద్వారా విద్యార్థులు సరైన సదుపాయాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్థిక కుంభకోణంలో కొన్ని 110 మంది విద్యార్థుల హాస్టల్‌కు రూ.1.1కోట్లు మంజూరు చేస్తే భవనం రెండవ అంతస్తులో నిర్మించని గదులకు తప్పుడు వినియోగ ధృవీకరణ పత్రాలు సమర్పించారు. మరుగుదొడ్లు కొనుగోలు పుస్తకాలు లైబ్రరీ షెల్ఫ్ లు మొదలైన వాటికి అదనపు సహాయంతో యూజీసీ రూ.9.1 లక్షలు మంజూరు చేసింది దీనిలో కూడా తప్పులు రసీదులు, కల్పిత వినియోగ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించి భారీగా డబ్బులు మళ్ళించారన్నారు. స్పోర్ట్స్ ఫెసిలిటీ సదుపాయంగా సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయడానికి రూ.12 లక్షలు మంజూరు చేశారు కానీ తాత్కాలిక ఇసుకపోర వేసి తప్పుడు వినియోగపత్రాన్ని సమర్పించి డబ్బులు మళ్ళించారని అక్కడ ప్రస్తుతం ట్రాక్ లేదన్నారు. ఇండోర్ గేమ్స్ కాంప్లెక్స్ ప్రతిపాదన నిర్మాణం ఆర్‌సిసి కప్పు 20266 అడుగులు ఏసీ రూల్స్ 500 చదరపు అడుగులు మొదటి అంతస్తు ఆర్సీసీ రూఫ్ 2025 అడుగులు ఇందులో రెండు షేటిల్ కోర్టులు, ఒక జిమ్నాస్టిక్ హాల్ ఏర్పాటు చేయాలి కానీ వీరు యూజీసీకి సమర్పించిన అంచనా వ్యయం రూ.40,27,000 కానీ నిర్మించిన గిడ్డంగి షెడ్యూల్ ప్రకారం తొమ్మిది లక్షలు మాత్రమే ఇది ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు అనుకూలం కాదు. ఇలా అనేకరకాల పనుల్లో ఆర్థిక కుంభకోణాలు జరిగాయని అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయడానికి స్పాన్సర్ ఇన్ సంస్థను ఏర్పాటు చేయాలని ఈ లోపాలపై తీవ్రమైన పరిణామాల గురించి హెచ్చరించాలని ప్రస్తుతకళాశాల చైర్మన్ ప్రభుత్వ విభాగాలతో కలిపి విచారణ ఆపడానికి ప్రయత్నిస్తున్నాడని ఇప్పటికైనా ప్రభుత్వం నిష్పక్షపాతంగా ఆడిటింగ్ చేసి ఆస్తులు విద్యార్థులకు చెందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగం నుండి తొలగించారని మొబైల్ షాపు లూటీ



నవతెలంగాణ-వరంగల్

ఉద్యోగంలోంచి తొలగించాడనే అక్కసుతో పనిచేసిన మొబైల్ షాపులో సెల్‌ఫోన్‌లను చోరీచేసి వాటిని విక్రయించేందుకు సహకరించిన మరో నిందితులను సీసీఎస్, హనుమకొండ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారని వరంగల్ సీపీ ఏవి.రంగనాథ్ తెలిపారు. నిందితుల నుండి పోలీసులు రూ.22 లక్షల విలువగల వివిధ కంపెనీలకు చెందిన 78 స్మార్ట్ ఫోన్లు, రెండు ల్యాప్ టాప్లు, రెండు ట్యాబ్లు, రెండు స్మార్ట్ వాచ్లు, చోరీకి వినియోగించిన కారు, ఒక ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. పోలీసులు అరెస్టు చేసినవారిలో వరంగల్ పాపయ్యపేట్ చమన్‌కు చెందిన మహమ్మద్ రబ్బాని అలియాస్ అంబాని (30), మరో నిందితుడు ములుగు జిల్లా కేంద్రానికి చెందిన మహమ్మద్ ఫిర్దోజ్ (29), వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు రబ్బాని బికామ్ వరకు చదువుకొని కొద్దిరోజులు బిగ్‌సి మొబైల్ షాపులో సెల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసిన అనంతరం 2018 నుండి 2021 మధ్యకాలంలో నిందితుడు రబ్బాని హనుమకొండ చౌరస్తాలోని లాట్ మొబైల్స్ లో స్టోర్ మేనేజర్‌గా పనిచేసాడు. కొద్దిరోజులు గడిచిన అనంతరం నిందితుడి వ్యవహారశైలి సరిగా లేకపోవడంతో షాపు యాజమాన్యం నిందితుడిని ఉద్యోగం నుండి తొలగించి, దీనితో అప్పులు చేసి షేర్‌మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి నష్టపోవడంతో నిందితుడు మద్యానికి అలవాటుపడ్డాడు. నిందితుడు స్వల్ప కాలంలోనే ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించాలనుకుని గతంలో పనిచేసిన లాట్ మొబైల్ షాపుకు సంబంధించి గతంలో తయారుచేసుకుని ఇంట్లో భద్రపరిచిన డూప్లికేట్ తాళంచెవులు సాయంతో షాపు తెరిచి మొబైల్స్ అన్ని చోరీ చేసి వాటిని అమ్మగా వచ్చిన డబ్బుతో అప్పులు తీర్చుకోవచ్చని, అలానే మిగిలిన డబ్బుతో జల్సాలు చేయవచ్చని స్కెచ్ వేసాడు. అనంతరం గత జనవరి 13న ఆన్‌లైన్ ద్వారా జస్ట్ డయల్ యాప్ ద్వారా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన ఒకవ్యక్తి వద్ద ఒక కారు కిరాయికి తీసుకున్నాడు. ఆ కారులో నిందితుడు జనవరి 14న అర్ధరాత్రి 2 గంటల సమయంలో హనుమకొండ చౌరస్తాలోని లాట్ మొబైల్ షాపును తన దగ్గర వున్న డుప్లికేట్ తాళం చెవులతో షాపుతెరిచి తనను గుర్తుపట్టకుండా వుందేందుకు ముందుగా షాపులోని సీసీ కెమెరాలకు సంబంధించిన డీవీఆర్ బాక్స్ వైర్లను కట్ చేసిన అనంతరం షాపులోని సెల్‌ఫోన్‌లు, ట్యాబ్లు, ల్యాప్టాప్స్, ఇతర ఫోన్ సామగ్రిని చోరీ చేసారు. మొబైల్ షాపులో పెద్ద సంఖ్యలో సెల్ఫోన్లు చోరీకి గురికావడంతో ఈ సంఘటనపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు క్రైమ్ డీసీపీ మురళీధర్, క్రైం ఏసిపి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తులు ఏర్పాటు చేసిన విచారణ పట్టిన పోలీసులు ప్రస్తుతం అందుబాటులో వున్న శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పోలీసులు నేరస్థులను గుర్తించారు.

శనివారం ఉదయం మరికొన్ని మొబైల్స్ హైదరాబాద్‌లో విక్రయించేందుకు బయలుదేరుతున్నట్లుగా పోలీసులకు పక్కా సమాచారంరావడంతో పోలీసులు అలంకార్ జంక్షన్ ప్రాంతంలో నిర్వహించిన తనిఖీల్లో కారులో ప్రయాణిస్తున్న నిందితులను అనుమానంతోపట్టుకోని విచారించగా నిందితులు పాల్పడిన నేరాన్ని అంగీకరించారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్స్ డీసీపీ మురళీధర్, ఏసిపి డేవిడ్‌రాజు, ఇన్‌స్పెక్టర్ రమేష్‌కుమార్, ఏఏఓ సల్మాన్‌పాషా, హనుమకొండ ఇంచార్జ్ ఇన్సెస్పెక్టర్ షుకూర్, సిసిఎస్ ఎస్‌ఐలు కె.సంపత్‌కుమార్, బాపురావు, హనుకొండ ఎస్‌ఐ రాజు, సిసిస్ సిబ్బంది ఏఎస్‌ఐ తిరుపతి, హెడ్ కానిస్టేబుళు ఎ రవికుమార్, జంపయ్య, మహమ్మద్ ఆలీ, వేణుగోపాల్, కానిస్టేబుళ్ళు శ్రీనివాస్, నజీరుద్దీన్, శ్రీకాంత్‌లను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

బీసీ కులాలన్నింటికీ ఆర్థికసహాయం అందించాలి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం 15 కులాలకు మాత్రమే ప్రకటించారు. ఈ అవకాశాన్ని బీసీ కులాలన్నిటికీ వర్తింపచేయాలని చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ మాజీరాష్ట్ర కన్వీనర్ కె .వెంకటయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ సమావేశం గౌడుగు వెంకట్ అధ్యక్షతన రాంనగర్‌లోని వృత్తి సంఘాల జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కె వెంకటయ్య హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించింది. ఇందులో 15 కులాలకు మాత్రమేఅని గైడ్‌లైన్స్ ఇచ్చింది. గీత కార్మికులను గొర్ల కాపరులను మత్స్యకారులను, మున్నూరు కాపు, చేనేత కార్మికులను విస్మరించింది. వీళ్ల బీసీకులాలు కాదా? అని వెంకటయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు వీరిని వెంటనే ఆ జాబితాలో చేర్చి రూ.1లక్ష కాకుండా రూ.5లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే వారిని సమీకరించి ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ హనుమకొండ జిల్లా కన్వీనర్ కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ ఆరో తారీకు నాడే బీసీ కులాలకు రూ.1లక్ష ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించి జూన్20 వరకు చివరి గడువుపెట్టి దరఖాస్తులు చేసుకోమని చెప్పారు. దీనికి కావలసిన కులం సర్టిఫికెట్ జత చేయాలని నిబంధన పెట్టారు కానీ విద్యార్థులు చదువులకోసం కులం, ఆదాయం, నివాస పత్రాల కోసం విరివిరిగా దరఖాస్తులు చేసుకుంటారు కాబట్టి తహశీల్దార్ కార్యాలయంలో కులం,ఆదాయం సర్టిఫికెట్స్ కావాలంటే చాలా రోజులు పట్టే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం జూన్ 20 చివరి తేదీ కాకుండా గడువు పొడిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజేందర్, వెంకట్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌని సాంబయ్య, వీరస్వామి, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాతబోయిన రమేష్, కాడబోయిన లింగయ్య, రజకసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లేపల్లిబాబు, కంచర్ల కుమారస్వామి, క్షవర వృత్తి సంఘం జిల్లా కన్వీనర్ జంపాల రమేష్, వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బొంత కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నల్లబెల్లి

కన్నుల పండుగగా మండలంలోని జంట గ్రామాలైన మేడపల్లి, రాంనగర్ గ్రామాలలో దేవత మూర్తుల ప్రతిష్ట కార్యక్రమాలు శనివారం నిర్వహించగా ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై మేడపల్లిలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభం, నవగ్రహాల, బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి జంటగ్రామాలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు. దేవాలయ నిర్మాణానికి మేడపల్లి దేవాలయ కమిటీకి లక్ష రూపాయలను అందించారు. రాంనగర్ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని పురాతన శివాలయం శిథిలవస్థలో ఉండగా గ్రామస్తులు దేవాలయ కమిటీ సభ్యులు నూతన గుడినిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే పెద్దికి తెలుపగా శనివారం గుడి నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించి గుడి నిర్మాణానికి రూ.1లక్ష అందించారు.

ఈ కార్యక్రమంలో మేడపల్లి సర్పంచ్ లావుడ్య తిరుపతి, రాంపూర్ సర్పంచ్ చింతపట్ల సురేష్, దేవాలయ అభివద్ధి కమిటీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జి గందె శ్రీనివాస్ గుప్తా, మోహన్ రెడ్డి, ఇతర మండల నాయకులు, జంట గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మంజునాథ గోశాల ఆధ్వర్యంలో లేగ దూడలు పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

నెక్కొండ మండలం పిట్టకాయలపూడితండాలో మంజునాథ గోశాల ఆధ్వర్యంలో 10 మంది రైతులకు లేగ దూడలు పంపిణీ శనివారం పంపిణీ చేశారు. తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ రైతులకు పంపిణీ చేశారు. మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పార్టీ టికెట్లను గో రక్షకులకు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో పశుగ్రసం నీటి కొరత తీవ్రంగా ఉన్నందున గోశాల ఉచితంగా పశు గ్రాసం నీరు అందించుటకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోశాల గ్రామ ఉపసర్పంచ్ వీరన్నన, రాష్ట్ర అధ్యక్షులు గాడిపెల్లి రాజేశ్వరరావు, ఆఫీస్ సూపర్డెంట్ దుర్గం రోజా పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో పలుకేసులు పరిష్కారం



నవతెలంగాణ-నర్సంపేట

జాతీయ లోక్ అదాలత్‌లో పలు కేసులు పరిష్కారమయ్యా యి. శనివారం కోర్టులోనిర్వహించిన లోక్ అదాలత్‌లో తాలూక లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, సీనియర్ జడ్జి సాయికుమార్, జూనియర్ సివిల్ జడ్జి పీ.శిరీష రెండు బెంచ్‌లను ఏర్పాటు చేసి కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి సాయి కుమార్ మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులలో ఇద్దరు కక్షిదారులు రాజీపడినట్లయితే కేసులనుసత్వరమే పరిష్కరిస్తామన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లోక్ అదాలత్‌లో 51 క్రిమినల్ కేసులు రాజీపడగా 4 బ్యాంకు కేసులు, 6 ఎక్సైజ్ కేసులు, ఒక చెక్‌బౌన్స్ కేసు పరిష్కాంమైనట్లు తెలిపారు. సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు పరిధిలోని 671 పిట్ కేసులు కూడా పరిష్కామైయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్, తాలూక లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్స్ మోటూరి రవి, ఠాకూర్ సునిత, పుట్టపాక రవి, సిలువేరు కిరణ్ కుమార్, అంబటి రాజ్ కుమార్, సీఐ, ఎస్ఐ, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

30వ డివిజన్ మున్నూరు కాపు సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ 31 డివిజన్ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ కనుకుంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగాపశ్చిమఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్క ర్ ,రావుల కిషన్ గౌరవ సలహాదారులు,డాక్టర్ అప్పల సుధాకర్, సుంకరి మల్లయ్య,నరెడ్ల కోటయ్య,మెట్టు మల్లికార్జున్,గందె కష్ణ,బొల్లం వెంకటేశ్వర్లు, మాదాసు మొగులయ్య,సుంకరి రాఘవేందర్, మిద్దెల బాబు,కర్రు దశరథ్ కుమార్,డాక్టర్ పవన్, అధ్యక్షులుగా బోనాల వీరస్వామి, ఉపాధ్యక్షులుగా పోలు మల్లికార్జున్ కోరబోయిన విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా జూకంటి లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా తోట తిరుమల్ కొమురవెల్లి శ్రీనివాస్, కార్యదర్శు లుగా గీర్ఘుంజి దేవేందర్ కాసర్ల దుర్గాప్రసాద్,ఆర్గనైజింగ్‌సెక్రటరీలుగా తోట కుమారస్వామి, గోలి శ్రీనివాస్ కోశాధికారిగా మనపల్లి శ్యామ్ రావు,సహాయ కోశాధికారిగా గాండ్ల వెంకటయ్య, కార్యవర్గ సభ్యులుగా జె.విజేందర్,గోదాసి శ్రీనివాస్,ఆలేటి రామారావు, పుల్ల రాజేంద్ర ప్రసాద్,చేవూరి రాజు, కపిల్,రామిశెట్టి వెంకన్న,జూకంటి శివకష్ణ, బొడి కె భరత్ వేణు,జూకంటి రాము,అంబటి శ్రీనివాస్.తదితరులను ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాపాడుకుంటాం

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. 20వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త నమిండ్ల రాజు అనారోగ్యానికిగురికాగా శనివారం ఎర్రబెల్లి స్వర్ణ పరామర్శించారు. రాజు ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రాజుకుమెరుగైన వైద్యం చేయిస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం కాశిబుగ్గలోని శివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ ఆయుబ్, ఎంబడి రవీందర్, జన్ను రవి, గొల్లన రవి, జన్ను వేణు, అదాం, రాజు, యాదగిరి, రవి, తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులను చిన్నచూపు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులను చిన్నచూపు చూస్తుందని నల్లబెల్లి గౌడ సంఘం అధ్యక్షుడు గంగాధర్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బిసి కులాలకు రూ.1లక్ష ఆర్థిక సహాయం అందించే జాబితాలలో బిసికులాలకు చెందిన గౌడ కులాన్ని చేర్చలేదని విమర్శించారు. గౌడకులస్తులు బిసి కులానికి చెందినవారు కాదని అన్నారు. గౌడ సంఘం మోకు దెబ్బ మండల అధ్యక్షుడు పెరుమళ్ళ రాజకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సహకారమై పదేళ్ల కావస్తున్నా గౌడకులస్తులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఉత్తుత్తి మాటలు ఉద్దెర హామీలు మారాయని ఆవేదన చెందారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గీత కార్మికుల అభ్యున్నతి కోసం గీత బంధును ప్రకటించి రూ.1లక్ష అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కోయల వీరన్న, చుక్క సాంబయ్య, సుద్దాల ఆనందం, నాగపురి రమేష్, పెరుమండ్ల శ్రీనివాస్, ముత్యాల కుమార్ లక్ష్మణ్, శ్రీనివాస్, కొమురయ్య, సుధగాని ప్రదీప్ కోటగిరి, లక్ష్మణస్వామి, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రానికి చెందిన ఎర్రల సుమన్ గుండెపోటుతో మృతిచెందగా 2003-04 పదవ తరగతి చదువుకున్న స్నేహితులు ముందుకొచ్చి మృతుని కుమారుని పేరుపై రూ.28వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను సుమన్ భార్య మానసకు పాఠశాల శాశ్వత దాత గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా చేతులమీదుగా స్నేహితులు శనివారం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తోటి మిత్రుని కుటుంబం ఆపదలో ఉందని గ్రహించి స్నేహితులు సహాయం చేయడం అభినందనీయని ప్రతీ స్నేహితుడిని అభినందించారు. సుమన్ కుమారునికి చదువు విషయమై ఆర్థికంగాసహాయం చేస్తానని శ్రీనివాస్‌గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి స్నేహితులు పాల్గొన్నారు.

మేరు సంఘం మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మేరు సంఘంజిల్లా ఎన్నికల అధికారి పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో మేరు సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెండ్యాల యాదగిరి, ఉపాధ్యక్షులుగా పొడిశెట్టి చేరాలు, సంగ కళమ్మ పెండ్యాల యాదగిరి, పొడిశెట్టి దేవేందర్,పెండ్యాల మురళి మోహన్, ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల లక్ష్మినారాయణ, కార్యదర్శులుగా రాపర్తి రాణాప్రతాప్, పెండ్యాల సత్యనారాయణ,పెండ్యాల వేంకటశ్వర్లు,తెల్లపెల్లి హరీష్,పెండ్యాల శ్రీనివాసులు,నిర్వహణ కార్యదర్శులుగా పెండ్యాల యాకాంబ్రం,రాయబారపు రవికుమార్,పెండ్యాల శ్రీనివాస్, పోడిశెట్టి భాస్కర్, గట్ల గణేష్, కోశాధికారిగా పెండ్యాల వెంకటేశ్వర్లు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది మన ప్రభుత్వమే

శ్రీనివాస్‌కు రేవంత్ రెడ్డి ఆశీస్సులు



నవతెలంగాణ-ఆత్మకూర్ (గీసుగొండ)

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..నీకు బంగారు భవిష్యత్తు ఉంటుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి శ్రీనివాస్ ను ఆశీర్వదించారు. శనివారం గీసుకొండ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని కలవడంతొ ఆయన శాలువాతో సన్మానించి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని నీలాంటి యువకులందరికీ బంగారు భవిష్యత్తు ఉంటుందని రేవంత్ రెడ్డి ఆశీర్వదించారు. యువతకాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులు అవుతున్నారు వారందరినీ కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేసి పరకాల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవే యాలని సూచించారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన యువకు లకు, నాయకులందరికి గుర్తింపు ఉంటుందని వారందరికీ పదవులు అందించడమే నా లక్ష్యంగా పెట్టుకున్నానని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నట్టు తెలిపారు.

ఇప్పటికే పరకాలలో కాంగ్రెస్ పార్టీ తరపున గడ్డి పోసను నిలబెట్టిన ఘన విజయం సాధిస్తుందని పరకాల నియోజకవర్గం లో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు వజ్రా రాజు మండల యూత్ ఉపాధ్యక్షులు సంతోష్ రాజు శీవ నాగర్జున సందీప్ గోపాల్ పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

2కె రన్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని పరకాల సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 12న పరకాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉదయం ఆరు గంటలకు తెలంగాణ 2 కె రన్ నిర్వహిస్తున్నట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల సర్పంచులు గ్రామంలో ఉత్సాహవంతులైన యువకులు, యూత్ అసోసియేషన్ సభ్యులు, తమ పేర్లు, గ్రామంపేరు, సెల్ ఫోన్ నెంబర్లతో జాబితాను గ్రామపోలీస్ అధికారికి అందజేయాలని తెలిపారు. ఈనెల 12న ఉదయం 6 గంటల నుండి ఏడున్నర వరకు నిర్వహించనున్న తెలంగాణ రన్‌లో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాల్గొనడానికి ఉత్సాహవంతులైన యువకులు ముందుకు రావాలని, సెల్ నెంబర్ 87126 85227 లో సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు. తెలంగాణ రన్ విజయవంతం కోసం అందరూ సహకరించాలని కోరారు.

వికలాంగుల హాస్టల్‌లో అన్నదానం

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

వికలాంగుల బాలుర వసతి గహంలో హనుమకొండ బిక్షపతి పుట్టినరోజు సందర్భంగా ఆయన అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతిఒక్కరూ ఒకపూట అన్నం పెడితే పేదవారికి తప్తి ఉంటుందని, మన జి ల్లాలో వృద్ధాశ్రమాలు చాలా ఉన్నాయని, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసుకుని పార్టీలు చేసుకోవడం కాకుండా తమ వంతు నిరుపేద వారికి కడుపునిండా అన్నం పెట్టే విధంగా పనిచేయాలన్నారు. బిక్షపతి 80 మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్ నెల్లుట్ల సుమన్ రవి, కన్నం ప్రణయ్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



12న గండ్ర దంపతులచే బ్రిడ్జి ప్రారంభోత్సవం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల జోగంపల్లి గ్రామాల మధ్యనున్న చలివాగు బ్రిడ్జి నిర్మాణం ఎట్టకేలకు పూర్తి కావడంతో మండల ప్రజల చిరకాల వాంఛ నెరవేరినట్లు అయిందని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో శనివారం అయన విలేకరులతో మాట్లాడుతూ చలివాగుపై లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణం ఉండడంతో, చలివాగు అలుగు పోసినప్పుడల్లా రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయని, సుదూర ప్రాంతాల మీదుగా మండల కేంద్రానికి చేరుకునే వారని గుర్తు చేశారు. అలుగుపడినప్పుడు లో లేవల్ బ్రిడ్జి పై నీటి ఉధతిలో ప్రమాదాల బారినపడి కొట్టుకుపోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సీఎం కేసీఆర్ దష్టికి తీసుకెళ్లి చలివాగు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఏడు కోట్లకు పైగా నిధులతో హై లెవెల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరి చేయించి, బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించారని అన్నారు. బ్రిడ్జి నిర్మాణంతో శాయంపేట, రేగొండ మండలాలకు రాకపోకలు కొనసాగుతున్నాయని, 14 గ్రామాల ప్రజలకు మేలు జరిగిందని అన్నారు. దళిత అభ్యున్నతి కోసం కొప్పుల గ్రామంలో 35 లక్షల నిధులతో ఎస్సీ కమిటీ భవనం నిర్మాణం పూర్తి అయిందని తెలిపారు. ఈనెల 12న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి చలివాగు బ్రిడ్జి నిర్మాణం, ఎస్సీ కమిటీ హాల్ భవన ప్రారంభోత్సవం చేస్తారన్నారు.

ఈ కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీపీ కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపెల్లి నందం, నాయకులు మోహన్, పాపయ్య, కరణ్ బాబు, సదయ్య, కార్తీక్ పాల్గొన్నారు.

ప్రపంచంలోనే భారత్ ప్రతిష్ఠ పెరిగింది

కేంద్ర మంత్రి బీఎల్ వర్మ



నవతెలంగాణ-పాలకుర్తి

తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రపంచంలోనే ప్రతిష్ట పెంచిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కిందని ఈశాన్య రాష్ట్రాల అభివృ ద్ధి శాఖ మంత్రి బిఎల్.వర్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శివంగార్డెన్‌లో పాలకుర్తి నియోజకవర్గం కన్వీ నర్ పూసాల శ్రీమాన్ అధ్యక్షతన జరిగిన సంపర్క్ యోజన సంయుక్త మోర్చాల సమావేశానికి కేంద్ర మంత్రి బి ఎల్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కర్ర శ్రీనివాసరెడ్డి, ఒద్దిరాజుల రామచందర్‌రావు, శిక్షణా తరగతుల ఉమ్మడి జిల్లా అద్యక్షులు పాకనాటి దామోదర్రెడ్డి, దొంగరి మహెందర్, పెదగాని సోమయ్య,మండల అద్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, మారం రవి కుమార్, పెనుగొండ సోమేశ్వర్, కడుదుల నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేటు,కార్పోరేట్ ఫీజులు నియంత్రించండి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజు నియంత్రించాలి అని ఎస్సీ, ఎస్టీ,పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా విద్య అందించాలని, జిల్లాలో అనుమతులు లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి అని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శిగుగులోతు సూర్య నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మానుకోట కలెక్టరేట్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసే సూర్య నాయక మాట్లాడారు. కేసముద్రం మండలం లో అనుమతులు లేని శ్రీ చైతన్య పాటశాల గుర్తింపు మరియు హోర్డింగులు తొలగించాలి అని డిమాండ్ చేశారు. హోలీ ఏంజిల్స్ గుర్తింపు తో ఏకశిలా కార్పొరేట్ స్కూల్ నడిపిస్తున్న విద్యాసంస్థలు పై చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు. కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని, నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలని అన్నారు...అదే విధంగా మహబూబాబాద్ జిల్లాలో అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని, జిల్లాలోనీ కేసముద్రం మండలం లో అనుమతులు లేని శ్రీ చైతన్య వంటి పాటశాల పేరుతో అడ్మిషన్ ప్రక్రియ కొనసాగిస్తున్నారని, హోర్డింగులు ఏర్పాటు చేశారని,వాటిని వెంటనే తొలగించాలి అని సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు....అనేక కార్పొరేట్ పాఠశాలల్లో యదేచ్ఛగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారన్నారు. జిల్లాలోని హోలీ ఏంజిల్స్ పేరుతో బిల్ బుక్కులు నడిపిస్తూ ఏకశిలా పేరుతోలి నడిపిస్తున్న విద్యాసంస్థలు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్షరాలు నేర్పే విద్యాసంస్థలను, అక్షరాలు అమ్మే దుకాణాలు గా మార్చేస్తున్నారనీ అన్నారు. యూనిఫారం, షూస్,టై,బుక్స్,స్పోర్ట్స్ డ్రస్ మెటీరియల్ తమ పాఠశాలలోనే తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారనీ.బుక్స్, యూనిఫాం పేరుతో వేలరూపాయలు ఫీజులు వసూళ్లు చేస్తున్నారనీ,జిల్లా అధికారులు ఫీజులు నియంత్రించకపోతే పాఠశాలల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామనీ అన్నారు. మండల అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు....ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బానోతు సింహాద్రి, జిల్లా కమిటీ సభ్యులు కడారి ప్రవీణ్ ,పట్టణ నాయకులు మురళి,విష్ణు వర్ధన్,మనోజ్, వరుణ్ పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం : ఎంపీపీ



నవతెలంగాణ-శాయంపేట

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 60ఏళ్ల పాలించిన ఏ ప్రభుత్వం కూడా దివ్యాంగుల సమస్యలను పట్టించుకో లేద ని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల పెన్షన్ రూ.1000లు పెంచుతూ రూ.4,116 ఇవ్వనున్నట్లు ప్రకటించాడని, దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులకు ఇస్తున్న పెన్షన్ రూ.1000లు పెంచుతూ సీఎం కేసీఆర్ కీలక ప్రకటన చేయడంతో దివ్యాంగుల మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో సీఎం కేసీఆర్, భూపాలపల్లిఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ దివ్యాంగులకు పెంచిన పెన్షన్ వచ్చే నెలల్లో అమల్లోకి రావడంఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, వైస్ఎంపీపీ రామ్‌శెట్టి లతాలక్ష్మారెడ్డి, మారేపల్లి మోహన్, పాపయ్య, కరణ్‌బాబు, సదయ్య, కార్తీక్ పాల్గొన్నారు.

పెన్షన్ పెంపుపై ఎన్‌పీఆర్‌డీ హర్షం

వికలాంగుల పెన్షన్ రూ.3,016 నుండి రూ.4,116 లకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచినట్లు ప్రకటించడంపై వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధైనంపల్లి మల్లికార్జున్ శనివారం ఒక ప్రకటనలో హర్షంవ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 16 వేల 890 మంది దివ్యాంగులు, ప్రతినెల రూ.3,016లు చొప్పున నెలకు 1504 కోట్లు అందించిన ప్రభుత్వం, వచ్చే నెల జూలై నుండి నెలకు 4,116 చొప్పున నెలకు 212 కోట్ల రూపాయలను ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. వికలాంగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనీస్తూ, సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేయడానికి, వికలాంగుల జీవితాలలో మార్పులు తెచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సర్వతో ముఖాభివద్ధికి కషి చేస్తుందని తెలిపారు.

త్వరలో వడ్డెర్ల ఆత్మగౌరవ భవన్‌కు భూమి పూజ

నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో వడ్డెర్లకు హైదరాబాద్ ఉప్పల్ లో వండర్లా ఆత్మ గౌరవ భవన సముదాయ ట్రస్ట్ కు భూమి పూజ ఉంటుందని వడ్డెర సంఘం నాయకులు ప్రకటించారు. శనివారం వరంగల్ ప్రెస్ క్లబ్లో వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ నాయకుల ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి గుంజ స్వామి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్డరులకు తెలంగాణ ప్రభుత్వం ఉప్పల్ బాగాయత్ హైదరాబాదులో ఎకరం స్థలం కేటాయించారని ఇందులో ఆత్మగౌరవ భవనంతో పాటు విద్యార్థి వసతి గహం, మ్యారేజ్ హాల్, గ్రంథాలయం లాంటివే కాకుండా జిల్లాల నుండి వచ్చిన వారు ఉండటానికి ప్రత్యేక రూములు కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అందుకుగాను భూమి పూజ త్వరలో ఉంటుందని అందులో భాగంగా జిల్లాల వారీగా నియోజకవర్గాల నుండి కమిటీ వేయడం కోసమే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఈ సమావేశంలో అన్ని నియోజకవర్గాల వారీగా కమిటీలు వేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ట్రస్ట్ డైరెక్టర్లు ఎత్తరి అంతయ్య, పల్లపు రాందాస్, శివరాత్రి ఉప్పలయ్య, రమేష్, సురేందర్ అలకుంట్ల సాంబరావు, గుంజ దేవేందర్, భద్రయ్య ,పర్వతాలు ,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



మండలంలో నేడు మంత్రి ఎర్రబెల్లి పర్యటన

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేడు మండలంలోని పోచారం గ్రామంలో పర్యటిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ తెలిపారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు ఎంపీపీ ఈదురు రాజేశ్వరితో కలిసి మాట్లాడారు. గ్రామంలోని పలు అభివద్ధి పనులకు మంత్రి ఎర్రబెల్లి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. మంత్రి పర్యటనను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్, మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి, సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, శ్రీరామ్ సుదీర్, పాలకుర్తి యాదగిరి రావు, ముత్తినేని శ్రీనివాస్, బానోత్ వెంకన్న, బంధు వెంకన్న, సలిదండి సుధాకర్, సర్పంచులు చింతల భాస్కర్, ధరావత్ భీమా, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్, సునావత్ బాలు, బోనగిరి లింగమూర్తి, శ్రీరాం రాము, కూకట్ల వీరన్న, మల్లికార్జున చారి, ఈరెంటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు పసులేటి వెంకట్రామయ్య, దంతాలపెల్లి రవి, పులుగిల్ల పూర్ణచందర్ పాల్గొన్నారు.

అంతర్జాల క్విజ్ కార్యక్రమంలో పాల్గొనాలి



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ స్పూర్తిగా ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ యూత్ అంతర్జాల క్విజ్ కార్యక్రమంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని ఎమ్మెల్యే సీతక్క పిలుపునిచ్చారు. శనివారం కొత్త నాగారం గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ అంతర్జాల క్విజ్ కాంపిటీషన్ సందర్భంగా యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని ప్రచార కార్యక్రమం నిర్వహించగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క హాజరై గోడపత్రిక ఆవిష్కరించి మాట్లాడారు. రాజీవ్ గాంధీ అంతర్జాల క్విజ్ పోటీల్లో ములుగు నియోజకవర్గం నుండి యువత అధిక సంఖ్యలో పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కోరం రామ్మోహన్, ఈక శేషు, వంశీ, గ్రామ యూత్ అధ్యక్షులు గణేష్ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

రత్నం రాజేందర్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి



నవతెలంగాణ-గోవిందరావుపేట

అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. శనివారం మండలంలోని పసర సిఐటియు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ తో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజేందర్ హాజరై మాట్లాడారు.ముందుగా అంగన్వాడీ ల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 16 ఆదిలాబాద్‌లో ప్రారంభించే జీపు యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఐసిడిఎస్ రక్షణ కోసం, అంగన్వాడీ ఉద్యోగులకు 45 వ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సుల ప్రకారం కనీస వేతనము, పెన్షన్ ,ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిటీ అమలు పరచాలని, ఇతర పెండింగ్ సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా పోరాటాలు ఉధతం చేయాలని, ఆల్ ఇండియా అంగన్వాడీ యూనియన్ పిలుపునిచ్చిందని ఈ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో జీపు యాత్ర చేస్తున్నామని ఈ యాత్ర ములుగు జిల్లా లో 26,27 తేదీ ల్లో ఉంటుంది అన్నారు. ఈ జాత జయప్రదం కోసం పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు తరలి రావాలని, తమ సమస్యలను జీపు జాత దష్టికి తేవాలని జూలై 10 న పెద్ద ఎత్తున కోరికల దినం పాటించి 10 కిలోమీటర్ల పాదయాత్ర నల్ల చీరలతో బ్లాక్ డే నిర్వహించి సమస్యల తో కూడిన వినతప్రత్రాన్ని కలెక్టర్ గారికి అందజేస్తూ కలెక్టరేట్లను ముట్టడించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు కె సరోజన, కె సమ్మక్క, ప్రేమకుమారి,వెంకటరమణ, రత్న కుమారి,కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని ముత్తాపూర్ గ్రామానికి చెందిన వట్టం సమ్మక్క గౌరయ్య కుమారుడు రామ్మూర్తి వివాహానికి శనివారం ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ పెళ్లితో వధూవరులు నిండు నూరేళ్లు పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి, గ్రామ అధ్యక్షులు కుంజ శ్రీను స్థానిక ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని సాల్వాపూర్ గ్రామ నిరుపేద ముదిరాజ్ కుటుంబాన్ని పరామర్శించి,5,000 రూపాయల ఆర్థిక సహాయం చేసిన %దీక్ష్మా% రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్‌లి జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం సాల్వా పూర్ గ్రామ నిరుపేద ముదిరాజ్ కుటుంబానికి చెందిన తన్నేరు ప్రవీణ్ ఇటీవలే బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించారు. ఆసుపత్రికి 4లక్షలు బాకీ ఉండగా ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుగారి సహాయంతో %దీక్ష్మా% రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ మాఫీ చేయించి శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. వారి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ దీన స్థితిని చూసి చలించి పోయి 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ గూడెపు తిరుపతి, గ్రామ మాజీ సర్పంచ్ సింగరయ్య కొన్నే %ూాజూా% డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్,తన్నేరు వెంకటేష్, బిక్షపతి, కీసర నర్సింలు, నాగరాజు, బాలయ్య, కీసర పెద్దులు, అశోక్ మేరబోయిన, ఉదయ్, మల్లయ్య, సాయి, అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ప్రతీయేటా ఘనంగా నిర్వహించు శ్రీ కంట మహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా శనివారం స్వామి వార్లను మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య దర్శించుకున్నారు. మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామ పంచాయతీ సంగ్యాతండాకు చెందిన ఇస్లావత్ రాంబాబు ఇటీవల మతిచెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మండల కేంద్రంలో గల పొంగులేటి, కోరంల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి హాజరై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలేబోయిన వెంకటేశ్వర్లు, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పాండు రాజు, ఎంపీటీసీ సనప సోమేష్, నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, పెద్దినేని వెంకటేశ్వర్లు, నందగిరి భద్రయ్య, పగడాల శ్రీనివాస్, కూసం రమేష్, క్రాంతి, కోడి అరుణ్, గౌడ సంఘ నాయకులు బసవ వెంకన్న, మండా నాగరాజు, సమ్మెట ఉపేందర్, మండా నవీన్, పగడాల నాగేశ్వరరావు, ఆకుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్మన్ కోరం

మండలంలోని కోయగూడెం గ్రామానికి చెందిన మెంతిని వెంకటేశ్వర్లు-బాలమ్మ దంపతుల కుమారుని వివాహ వేడుకకు శనివారం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య హాజరై నూతన వస్త్రాలు అందజేసి, నవ దంపతులు రాజశేఖర్-సుప్రియలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూసం మనెమ్మ, ఎంపీటీసీ సనప సోమేష్, నాయకులు కూసం రమేష్, రావూరి సతీష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీపు జాత గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన ఆదిలాబాద్ నుండి ప్రారంభమయ్యే జీపు జాత పోస్టర్ను శనివారం నాడు సిఐటీయు జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోత్ సరోజ, యూనియన్ మహబాద్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు మంగ, స్నేహ బిందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ రక్షణ, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, గ్రాట్యుటీ, అదన పనికి అదనపు వేతనం ఇతర సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16వ తేదీన ఆదిలాబాద్ లో ప్రారంభమయ్యే అంగన్వాడి జీపు జాత ఈ నెల 27వ తేదీన మహబూబాబాద్ పట్టణానికి వస్తుందని ఈ సందర్భంగా జరిగే సభలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పద్మ, జయలక్ష్మి లు పాల్గొంటారని తెలిపారు. రాబోయే కాలంలో అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీలు మానసిక వేధింపులకు గురవుతూ ఆన్లైన్ పనులు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర వహిస్తున్నారని వారి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. తక్షణం వారి సమస్యలు పరిష్కరించాలని లేనిచో రాబోయే కాలంలో పోరాటానికి అంగన్వాడి సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ మహబాద్ ప్రాజెక్టు నాయకులు దారా సుజాత, సలీమా, భాగ్య, హలీమా, అనురాధ, రజిని, ఉపేంద్ర సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట నాగన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి





నవతెలంగాణ-ములుగు

అధికారులు సమన్వయం, బాధ్యతతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం నూతన మండలం కన్నాయి గూడెం రైతు వేదికలో నిర్వహించిన తెలంగాణ సుపరిపాలన దినోత్సవం వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా అటివిశాఖ అధికారి రాహుల్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండర్ వినీత్ కుమార్ సింగ్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్‌లతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ సుపరిపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్, పంచాయతీరాజ్ శాఖ, వైద్యశాఖ, పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, మత్స్యశాఖ, పశుసంవర్థక శాఖ,అధికారులు తమ శాఖలలో వచ్చిన మార్పులు, ప్రజలకు అందిస్తున్న సేవలు నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రజల గడప వద్దకు ప్రభుత్వ పాలన, పథకాలను అందించేందుకు ప్రభుత్వం పరిపాలన సులభతరం చేసిందని,నూతన జిల్లాలు,మండలాలు, గ్రామ పంచాయతీలు, ఏర్పాటు చేసిందని అన్నారు. ములుగు జిల్లాను నూతనంగా ఏర్పాటు చేయడంతో పాటు కన్నాయిగూడెం మండలాన్ని కొత్తగా ఏర్పాటు చేసుకున్నామని, విద్యుత్ శాఖ, నీటిపారుదల శాఖ, ఆర్ అండ్ బి శాఖ మొదలగు శాఖలలో సైతం పునర్వ్యవస్థీకరణ జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాలనలో ఈ గవర్నెన్స్ పెరిగిందని, ప్రజలు ఇంటి వద్ద నుంచి కూడా వారి సమస్యలపై దరఖాస్తు సమర్పించడానికి అవకాశం ఉందని, రైతులు పండిస్తున్న పంటను క్రాప్ బుకింగ్ ఆన్లైన్‌లో చేస్తున్నామని, ధరణి ద్వారా స్లాట్ బుక్ చేసుకొని కొద్ది సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలావిప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం వివిధ రకాల అనుమతులను సింగిల్ విండో ద్వారా అందించే పాలసీలను రూపొందించిందని, పరిశ్రమల స్థాపనకు, భవనాలు నిర్మాణానికి అనేక అనుమతులు అవసరమయ్యేవని, ప్రస్తుతం టిఎస్ఐపాస్ ద్వారా పరిశ్రమలకు, టీఎస్బీ పాస్ ద్వారా భవన నిర్మాణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే నిర్దిష్ట సమయంలో వివిధ శాఖల నుంచి రావాల్సిన అనుమతులు సమన్వయం చేసుకుంటూ అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ శాఖలు తమ మధ్య సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు వేగవంతంగా సేవలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండర్ వినీత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ నేను ఈ ప్రాంతంలో ఒక సంవత్సరం నుండి విధులు నిర్వహిస్తున్నానని, రోజురోజుకు గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని, ఈ రాష్ట్రంలో అనేక పథకాలు ఉన్నాయని, మా ఉత్తరప్రదేశ్‌లో లేవని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మాట్లాడుతూ చత్తీస్గఢ్ మహారాష్ట్ర మధ్యలో ఉన్న ఈ మండలంలో సుపరిపాలన దినోత్సవ వేడుకలు ఇక్కడ జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. గ్రంథాలయచైర్మన్ గోవింద నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత చేపట్టిన సంస్కరణలు, సుపరిపాలన, ప్రజలకు అందుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మననం చేసుకోవడానికే 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు.పరిపాలనలో సంస్కరణలు చేపట్టడం ద్వారా ప్రతి శాఖ ప్రజలకు మరింత చేరువై బాధ్యతగా పనిచేస్తున్నాయన్నారు. జిల్లాకు జాతీయ స్థాయి అవార్డు రావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఓ ప్రసూన రాణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా పౌరసరఫరాల అధికారి రెడ్డి , జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిసిఓ సర్దార్ సింగ్, బి డబ్ల్యు ప్రేమలత, పశుసంవర్థక శాఖ అధికారి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ, ఏపీడి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ-ములుగు

ములుగు పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు గుండ బోయిన రమేష్ యాదవ్ ములుగు పట్టణ అధ్యక్షులు వంగ రవి ఆధ్వర్యములో శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి సీతక్క ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వల్లేపల్లి శివయ్య,పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్,జిల్లా నాయకులు చింత నిప్పుల భిక్ష పతి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండీ షకీల్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకరయ్య, సహకార సంఘం డైరెక్టర్ కొడెం బాలకష్ణ,కిసాన్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఒజ్జల లింగయ్య,మాజీ వార్డు సభ్యులు ఓం ప్రకాష్,ఓరుగంటి అనీల్, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

అందరి కృషి ఫలితమే రాష్ట్ర అభివృద్ధి



నవతెలంగాణ-జనగామ

ప్రజలందరికీ కృషి ఫలితంగానే రాష్ట్రాభివృద్ధి చెందిందని ఎమ్మెల్సీ కడి యం శ్రీహరి, ఎమ్మెల్యేలు ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి, రాజయ్యలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం తెలంగాణ సుపరిపాలన దినోత్సవం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్య మంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, జనగామ, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్యలు పాల్గొని మాట్లాడారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ గౌరవ ముఖ్య మంత్రి కెసిఆర్ గారు ఆలోచన విధానము ద్వారా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచన విధానం ద్వారా ప్రభుత్వ శాఖలు ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. అందులో భాగంగానే కేంద్రం నుండి అనేక జాతీయ స్థాయి అవార్డులు తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లాకు వచ్చాయని అందులో ఉద్యోగులు కీలక పాత్ర వహించారని గుర్తుకు చేశారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరిలి మాట్లాడుతూ తెలంగాణ రాక ముందుకు జనగామ జిల్లా కరువు జిల్లాగా విలయతాండవం చేసేదని త్రాగునీరుకు సాగు నీరుకు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి పరిపాలనలో ప్రతి ఇంటికి త్రాగునీరు ప్రతి గుంటకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత పరిపాలన సౌలభ్యం సులభతరం అయిందని త్వరితగతిన్న ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందని జిల్లాలో నూతన కలెక్టరేట్ల భవనాల నిర్మాణం, ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలుప్రవేశపెట్టి అమలుపరస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి,సీతారాం, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, స్టేషన్ఘన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బల్దే సిద్ధి లింగం, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వార్డు కౌన్సిలర్లు,అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, డిఆర్డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామిరెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి ఇస్మాయిల్, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

బీఆర్ అంబేద్కర్ అలోచన కేసీఆర్ ఆచరణ

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నూటికి నూరుపాళ్లు సీఎం కేసీఆర్ ఆచరిస్తున్నరని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో 2014 నాటికి సుమారుగా 15 లక్షల ఎకరాల భూమి సాగులో ఉండగా ప్రస్తుతం సీఎం కేసీఆర్ పాలనలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, సీతారామ ప్రాజెక్టు, ఎస్సారెస్పీ పునర్జీవ పథకం, దేవాదుల రీ-డిజైనింగ్ , రీ-ఇంజనీరింగ్ చేయడమే గాక, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో 500 టీఎంసీల నీటి ఎత్తిపోతలతో కోటి ఎకరాల మాగానికి సాగునీరు అందిస్తున్న ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. నియోజక వర్గ పరిధిలో 3వేల ఇండ్లకు గృహలక్ష్మి పథకం కింద అందిస్తామని అన్నారు. దళిత సాధికారిత పేరిట ప్రతీ ఒక్కరికీ విడతల వారీగా అందిస్తామని, గొల్ల కురులమలకు గొర్ల పంపిణీ రెండో విడత త్వరలోనే జరుగుతుందని, రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన పిమ్మట, గత తొమ్మిది యేండ్లలో ప్రగతి నివేదన యాత్ర పేరిట గత పది రోజుల నుంచి రోజుకు 8 నుంచి 10 గ్రామాలు తిరుగుతూ చివరి గ్రామంలో రాత్రి రచ్చబండ కార్యక్రమాలు నిర్వహిస్తూ, వాడ వాడన తిరిగి ప్రజల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులు, సమస్యలను అడిగి పరిష్కారం దిశగా అధికారులకు సూచనలు సలహాలు అందిస్తున్నట్లు తెలిపారు.అనంతరం మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, మహిళా నాయకురాలు బొల్లు లక్ష్మి జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో సర్పంచ్ సురేష్ కుమార్, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, మహిళా నాయకురాలు బొల్లు లక్ష్మి, యూత్ నాయకులు తాటికొండ రమేష్‌ప్రసాద్ బాబు, మల్లేశం, మహేష్, అనిల్, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 148 కేసుల పరిష్కారం



నవతెలంగాణ-ములుగు

క్షణికావేశంలో కేసులుపెట్టుకోవడం సహజమని,మానవతా దృక్పథంతో రాజీపడడం మానవత్వమని జిల్లా న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పివిపి లలితా శివజ్యోతి తెలిపారు.జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల అనుసారము శనివారం ఉదయం10.30 గంటల సమయంలో ములుగు జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పివిపి లలిత శివజ్యోతి జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రాజీ మార్గమే రాజా మార్గంఅని,ఈ జాతీయ లోక్ అదాలత్‌లో కక్షి దారులు తమ కేసులను రాజీ కుదుర్చుకొని, ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని తెలిపారు. అలాగే లోక్ అదాలత్ తమ కేసులను రాజీ చేసుకుంటే అప్పీల్ ఉండదని ఇదే అంతిమ తీర్పు అని తెలిపారు. ఈ సందర్భంగా కాక్షిదారులకు 200 వందల పులిహోర పాకెట్స్‌ను జిల్లా న్యాయమూర్తి చేతుల మీదుగాపంపిణీ చేశారు.ఈలోక్ అదాలత్‌లో నాలుగు బెంచీలను ఏర్పాటు చేసి (144) మొత్తం పెండింగ్ కేసులను పరిష్కరించారు. ఇందులో, ఎమ్వీఓపి కేసులు (2), కాంపిన్సేషన్ రూపాయలు 9,50,000, కాం పౌండబుల్ క్రిమినల్ కేసులు (142) అలాగేప్రీ ల్టిగేషన్ బ్యాంకు కేసులు 4 బ్యాంకు రికవరీ రూపాయలు 2,42887మొత్తం (148) కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి.మాధవి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి డి.రామ మోహన్‌రెడ్డి, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి జె.సౌఖ్య, న్యాయవాదుల సంఘం అధ్య క్షులు సిహెచ్ వేణుగోపాల చారి, జనరల్ సెక్రెటరీ మేకల మహేందర్, న్యాయ వాదులు వై. నర్సిరెడ్డి, ఎమ్ వినయ్ కుమార్, ఆర్. బిక్షపతి , కె. సునీల్ కుమా ర్, సిఎచ్ రాజేందర్, డి.రామ్ సింగ్. ఆర్ రాజ్ కుమార్,చిరంజీవి,మేకలమానస, ఎమ్.అశోక్, బి.ప్రతాప్,పోలీస్ అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్స్ సిబ్బంది, బ్యాంకు మేనేజర్స్ పాల్గొన్నారు.

క్రికెట్ టీంను అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ములుగు

ఏటూరు నాగారం మండల కేంద్రంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో కప్పు సాధించిన ములుగు వంగ రవి యాదవ్ యువసేన టీం ను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వల్లేపల్లి శివయ్య, పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్,జిల్లా నాయకులు చింత నిప్పుల భిక్ష పతి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండీ షకీల్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకరయ్య,సహకార సంఘం డైరెక్టర్ కొడెం బాలకష్ణ,కిసాన్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఒజ్జల లింగయ్య,మాజీ వార్డు సభ్యులు ఓం ప్రకాష్, ఓరుగంటి అనీల్,జాఫర్,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారాన్ని తలపిస్తున్న టికెట్లు ఆశించే అభ్యర్థుల హడావుడి

నవతెలంగాణ-గూడూరు

ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఇప్పటికే గ్రామాలలో టికెట్ ఆశించే అభ్యర్థుల తాకిడితోఎన్నికల ప్రచారాన్ని తలపిస్తుంది. మహబూబాబాద్ నియోజకవర్గంలో గూడూరు మండలం కీలకం కావున టికెట్ ఆశించే వివిధ పార్టీల టికెట్ ఆశించే అభ్యర్థులు గ్రామాలలో హడావుడి పెంచి జోరుగా పర్యటనలు చేస్తున్నారు ముఖ్యంగా ప్రతి శుభకార్యానికి, చావులు, పరామర్శలు, గుళ్ళు గోపురాల నిర్మాణాలకు నగదు అందజేత పలు కార్యక్రమాలతో రోజుకో గ్రామాలలో విస్తతంగా పర్యటిస్తున్నారు కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశించే అభ్యర్థులకు గూడూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని సమన్వయం తలనొప్పిగా మారింది. కాంగ్రెస్ పార్టీలో పూర్తిస్థాయిలో రెండు వర్గాలుగా విడిపోయి పర్యటనలను కొనసాగిస్తున్నారు కాంగ్రెస్ పార్టీలో మహబూబాద్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్, టీపీసీసీ అధికార రాష్ట్ర ప్రతినిధి తెలంగాణ ఆదివాసి చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ , మహబూబాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లూనావత్ రాధా, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సునవత్ రమేష్, మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆశీస్సులతో టికెట్ ఆశిస్తున్న మహబూబాబాద్ ప్రముఖ వైద్యులు డాక్టర్ మురళి నాయక్ ఆయా గ్రామాలలో పర్యటనలు ముమ్మరం చేశారు అంతేకాకుండా అధికార పార్టీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మండలంలో విస్తత పర్యటనలు చేస్తూ కార్యకర్తలతో తలామునకలవుతున్నారు. బిజెపి పార్టీ అభ్యర్థి మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన జాటోత్ హుస్సేన్ నాయక్ మండలంలో విస్తతంగా పర్యటిస్తున్నారు పార్టీ బలోపేతానికి తమదైన శైలిలో కృషి చేస్తే విస్తత పర్యటనలను కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు మండల కేంద్రంలో బలోపేతానికి అభ్యర్థులు నిరంతరం తమ వంతుగా కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో కొంత వర్గ విభేదాలు ఉండడంతో కార్యకర్తలు అసంతృప్తిగా అయోమయంలో ఉంటున్నారు కాంగ్రెస్ పార్టీ నుంచి పాలు కార్యక్రమాలకు వచ్చే అభ్యర్థులు ప్రభుత్వ వైఖరిపై తెలంగాణ పరిపాలన వైఫల్యాలపై ప్రెస్ మీట్ లు పెడుతున్నారు మండలంలో సంచరిస్తున్న టికెట్ ఆశించే అభ్యర్థులు సోషల్ మీడియా ప్రచారంపై దష్టి కేంద్రీకరించి విస్తత ప్రచారం చేసుకుంటున్నారు సోషల్ మీడియా ప్రచారానికి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసుకొని నిత్యం ప్రచార సరళని కొనసాగిస్తున్నారు ఎన్నికలు తలపిస్తున్న క్రమంలో అభ్యర్థుల హడావుడి వయా గ్రామాలలో పెరిగి ప్రజల నోట్లో అభ్యర్థు లు గుర్తుకుండే విధంగా సంచరిస్తున్నారు.

గ్రూప్-1 పరీక్షకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

నవతెలంగాణ-తొర్రూరు

నేడు టీఎస్పీఎస్సీ వారు నిర్వహించబోయే గ్రూప్-1 పరీక్షకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని డివిజన్ పోలీసు అధికారులకు శనివారం డీఎస్పీ రఘు ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష నిర్వహించడానికి విధులు నిర్వర్తించే అన్ని శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.పరీక్ష కేంద్రాల చుట్టూ 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

జనగామ : నేడు నిర్వహించు గ్రూపు వన్ పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. శనివారం సాయంత్రం జనగామ పట్టణంలోని సెయింట్ పాల్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల, ఏబీవీ జూనియర్ కళాశాల, ఏకశిలా పబ్లిక్ స్కూల్‌లల్లో ఏర్పాటుచేసిన గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్‌లతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేశామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట మునిసిపల్ కమిషనర్ రజిత, రూట్ ఆఫీసర్లు రవీందర్, అన్వర్, పూల్ సింగ్, సంబంధిత శాఖల సిబ్బంది ఉన్నారు.

మహబూబాబాద్ : ఈనెల 11వ తారీఖున గ్రూప్-1 పరీక్షకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు మహబూబాబాద్ ఇంఛార్జి డిఎస్పీ రమణ బాబు తెలిపారు.పరీక్ష కేంద్రాల చుట్టూ 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-నెల్లికుదురు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ ప్రజలు రుణ పడి ఉంటామని ఆ గ్రామ సర్పంచ్ చింతకుంట్ల యాకన్న బోళ్ళు మురళి అన్నారు. బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సిడిఎఫ్ నిధుల నుంచి ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో గతంలో సమావేశం పెట్టిన సందర్భంలో అంబేద్కర్ ఫంక్షన్ హాల్‌కి తన సొంత నిధులతో ఐదు లక్షల రూపాయల సిసి రోడ్ ఇస్తానని చెప్పిన ఇప్పుడు ఆయన సొంత నిధులతో ఐదు లక్షల రూపాయల సి డి ఎఫ్ నిధులను ఇచ్చి మాట నిలబెట్టుకున్న ఏకైక ఎమ్మెల్యే శంకర్ నాయక్ అని అన్నారు శంకర్ నాయక్ మాట ఇస్తే తప్పని ఎమ్మెల్యే అని అన్నారు. మా బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి అండదండలు అందిస్తున్న వ్యక్తి శంకర్ నాయక్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ డైరెక్టర్ జెల్ల సోమయ్యవార్డు సభ్యులు కారం ప్రశాంత్, ఎస్ కే సలీమా, అమీర్ పాషా, నాయకులు ఎస్కే అజీమ్ పాషా, రాపాక ప్రవీణ్, ఉమేష్, జెల్ల రవి, జిల్లా సోమయ్య, ఆసోద బుచ్చి రాములు, జిల్లా వెంకటయ్య, వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలాజీ నాయక్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలం కేంద్రంలో పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్టు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు చేన్న బోయిన శ్రీనివాస్ తెలిపారు ఆయన జన్మదిన వేడుకలు పురస్కరించుకొని శనివారం కేకులు కట్ చేసి మిఠాయిలు పంచారు అనంతరం రోగులకు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే కాంగ్రెస్ పార్టీ జిల్లాస్థాయి పదవులు చేపట్టి మండలంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండదండలుగా అందిస్తున్న వ్యక్తి అని అన్నారు. ఆయన జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణకొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కిరణ్, సుధాకర్, ప్రమోద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టి వేత - కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

అక్రమంగా బియ్యం నిల్వ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శేరిపురం ప్రాంతంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా దుబ్బ తండ గ్రామానికి చెందినవాసుముత్తయ్య అనే వ్యక్తి ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయబడుతున్న పీడీఎస్ బియ్యం సుమారు మూడు క్వింటా బియ్యాన్ని నిల్వ చేయగా పోలీసులు బియ్యాన్ని స్వాధీనం చేసుకోని నిందితుడు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన బియ్యం విలువ సుమారు మూడు వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.

రంగాపూర్‌లో దొంగల హల్ చల్

1 లక్ష రూపాయల నగదు, 25 వేల స్మార్ట్ ఫోన్ చోరీ

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన కిరాణం వ్యాపారి మానేపల్లి అయ్యప్ప ఇంట్లో శుక్రవారం అర్ధరాత్రి లక్ష, 25 వేల రూపాయల నగదు, 25 వేల విలువచేసే స్మార్ట్ ఫోన్ తెలియని దొంగలు అపహరించుకుపోయారు. బాధితుడు చిరు వ్యాపారి అయ్యప్ప లబోదిబోమని ఏడ్చారు. కిరాణం అభివృద్ధికి అప్పు తెచ్చిన పైసలు దొంగలు ఎత్తుకొని పోవడంతో కుటుంబం మొత్తం దుఃఖసాగరంలో మునిగింది. కిరాణం వ్యాపారి మానేపల్లి అయ్యప్ప ఇంట్లో దొంగలు పడి లక్ష రూపాయలు సెల్ఫోన్ దొంగలించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.శనివారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితుడు మానేపల్లి అయ్యప్ప ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బడిబాటను విజయవంతం చేయాలి

టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

బడిబాట కార్యక్రమం విజయవంతం చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి అని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి కోరారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరార్స్ సమావేశం శనివారం స్థానిక గర్ల్స్ హై స్కూల్‌లో ఏ మురళీకష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు జూన్ 12 నుండి ప్రారంభం అవుతున్న సందర్భంగా 17 వ తేదీ వరకు జరిగే బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి కృషి చేస్తామని,ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటంలో ఉపాధ్యాయులుగా తమ వంతు కృషి చేస్తామని అన్నారు. అయితే ఉపాధ్యాయుల కొరతను తీర్చి, మౌలిక సదుపాయాలు కల్పించి ప్రోత్సహించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. మన ఊరు - మన బడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేసి సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కోర్టు కేసులను ఎత్తివేయించి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించి పాఠశాలల్లో ఖాళీల కొరత లేకుండా చూడాలని, పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయాలని, నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వాలని, బకాయి ఉన్న మూడు డిఎలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, ఉపాధ్యక్షులు ఎన్ స్వప్న, కోశాధికారి నాగమల్లయ్య, నామ వెంకటేశ్వర్లు, జనార్ధన చారి, మంజుల, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

